


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 151 | అమలాపురం | ఎడిటర్ : కె.సునీల్‌కుమార్ | మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-

## మహామండలేశ్వర్ పదవికి రాజీనామా

### ఇన్‌స్టాలో వెల్లడించిన మమతా కులకర్ణి



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్:** కిన్నర్ అఖాడా మహామండలేశ్వర్ పదవికి తాను రాజీనామా చేసినట్టు బాలీవుడ్ నటి మమతా కులకర్ణి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నాడు మిగతా 2

## అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్



**వాషింగ్టన్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసదారులపై ఉక్కు పాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం మిగతా 2

## పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్

### త్వరగా కోలుకోవాలంటూ కేంద్రమంత్రి ట్వీట్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల వైరల్ ఫీవర్‌తో ఇబ్బంది పడుతున్నారు. అయితే పవన్ త్వరగా కోలుకోవాలని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఆయన ఆరోగ్యంగా మిగతా 2

## ప్రయాగ్‌రాజ్‌లో రాష్ట్రపతి

### త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం



**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతి పెద్ద ఆధ్యాత్మిక పండుగ మహా కుంభమేళాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సందర్శించారు. ఆమె రాకను పురస్కరించుకుని త్రివేణి సంగమం వద్ద భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ప్రయాగ్‌రాజ్ విచ్చేసిన రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం భద్రతా సిబ్బంది వెంటరాగా ఫ్లోటింగ్ బోటుపై పర్యటించే సమయంలో వలస పక్షులకు ఆహారం కూడా అందించారు. ఆ తర్వాత త్రివేణి ఘాట్ వద్దకు చేరుకుని పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత పూజలు చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళా గతనెల జనవరి 13 న ఆరంభమైంది. ఈ రోజు 29వ రోజు. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే కుంభమేళా కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. యూపీ ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం ఇప్పటివరకూ దాదాపు 44 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 26న ముగియనున్న మహా కుంభమేళాకు జన ప్రవాహం పెరుగుందే కానీ తగ్గటం లేదు. రద్దీ ఉన్నప్పటికీ తెల్లవారుజామున 3 గంటల నుంచే వేలాది మంది భక్తులు పవిత్ర స్నానమాచరించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈరోజు కూడా ప్రయాగ్ రాజ్ చుట్టు పట్ల వందల కిలోమీటర్ల వరకూ ట్రాఫిక్ జామ్ నిలిచిపోయింది. కుంభమేళా ప్రాంగణంలో రద్దీ కారణంగా నిమిషాల్లో వెళ్లగలిగే ప్రాంతాలకు కూడా గంటల సమయం పడుతోంది.

# ప్రధాని మోదీ పరీక్షా పే చర్చ



ప్రకృతిని కాపాడుకునేందుకు ఏమేం చేయాలని ప్రధానిని క్వశ్చన్ చేసిన తెలుగమ్మాయి..

నీరు, నేలని తల్లిగా భావించడం మన సంప్రదాయం : ప్రధాని

భోగాలు అనుభవించాలని అనుకునే కొందరు తమ సంతోషం కోసం ప్రకృతిని నాశనం చేశారు. ప్రకృతిని నాశనం చేయడం మన కల్చర్ కాదని చెప్పిన ప్రధాని

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్:** పరీక్షల విషయంలో విద్యార్థుల్లో ఉండే భయం, ఒత్తిడి, ఆందోళనను తొలగించేందుకు కృషి చేస్తున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ముగింపులో ఫైనల్స్ ఎగ్జామ్స్‌కు ముందు పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తుంటారు మోడీ. ఇందులో స్టూడెంట్స్‌తో ముచ్చటిస్తూ వాళ్లకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తుంటారు. చదవింది అర్థం చేసుకోవడం, గుర్తు పెట్టుకోవడం, దాన్ని పరీక్షల్లో బాగా రాయడం ఎలాగో వివరిస్తూ ఉంటారు. ఈ ఏడాది కూడా ఆయన మరోమారు పరీక్షా పే చర్చలో పాల్గొన్నారు. అయితే ఓ తెలుగమ్మాయి నుంచి ఆయనకు ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఇంతకీ ఎవరా అమ్మాయి? ప్రధానిని ఆమె అడిగిన క్వశ్చన్ ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి శస్త్ర అనే బాలిక పరీక్షా పే చర్చ ప్రోగ్రామ్‌లో పాల్గొంది. పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని.. ప్రధాని మోడీని ఆసక్తికర ప్రశ్న అడిగింది. ఇటీవల కాలంలో వాతావరణ మార్పులు వేగం గా చోటు చేసుకుంటున్నాయని.. ప్రకృతిని కాపాడుకు నేందుకు ఏమేం చేయాలని ఆమె క్వశ్చన్ చేసింది. దీనికి ప్రధాని స్పంది స్తూ.. 'ఇది చాలా మంచి ప్రశ్న. వాతావరణం గురించి పిల్లలు ఆలోచిస్తుండటం శుభపరిణామం. భోగాలు అనుభవించాలని అనుకునే కొందరు తమ సంతోషం కోసం ప్రకృతిని నాశనం చేశారు. ప్రకృతిని నాశనం చేయడం మన కల్చర్ కాదు' అని మోడీ చెప్పుకొచ్చారు. లైఫ్ స్టైల్ అనేది తన మిషన్ అని.. దీనర్థం ప్రకృతిని కాపాడేలా మన జీవనశైలిని మార్చుకోవడమేనని తెలిపారు ప్రధాని. నేల, నీరును తల్లిగా భావించడం మన సంప్రదాయమని వ్యాఖ్యానించారు. ప్రకృతి సంరక్షణలో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ కోసం ఒక మొక్క)' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ భారీగా చెట్లు నాటుతున్నామని చెప్పుకొచ్చారు.

**రోబోలం కాదు.. మనుషులం.. పరీక్షాపే చర్చలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు**

విద్యా సంవత్సరం ఆఖరుకు రాగానే విద్యార్థుల్లో ఎక్కడ లేని భయం, ఆందోళన నెలకొంటాయి. ఏడాది మొత్తం బాగానే చదివినా పరీక్షలు అంటే మాత్రం హడలిపోతారు స్టూడెంట్స్. చదివింది గుర్తుపెట్టుకోవడం, బాగా రాయడంలో తడబడుతుంటారు విద్యార్థులు. అందుకే వారిలో మనోధైర్యం నింపేందుకు, భయాన్ని పోగొట్టేందుకు ప్రతి ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. తన జీవిత అనుభవాలను వారితో పంచుకుంటూ ఒత్తిడి దరిచేరకుండా చూసుకోవడం, భయాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చదువుతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమని మిగతా 2


## మా హృదయం తరుక్కుపోతోంది.. ట్రంప్



**గాజా:** గాజా నుంచి హమాస్ విడుదల చేస్తున్న బందీలను చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని.. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవేదన వ్యక్తం చేశారు. 491 రోజుల పాటు సరైన ఆహారం లేక కృశించిపోయిన వారిని చూస్తుంటే మనసు చలిపోతోందని అన్నారు. హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలు జరుగుతున్న తీరుపై తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. ఈ విషయంలో మా సహనం నశిస్తోందని.. పాలస్తీనియన్లను గాజా నుంచి ఖాళీ చేయించి ఆ ప్రదేశాన్ని తప్పక అమెరికా నియంత్రణలోకి తీసుకుని తీరతామని స్పష్టం చేశారు. గాజా కారిడార్ నుంచి పాలస్తీనియన్లను తొలగించి అమెరికా మిగతా 2

# బ్యాంకర్లు సహకరించాలి

### ఎస్‌ఎల్బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** బ్యాంకర్లు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు సోమవారం ఎస్‌ఎల్బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని కోరారు. పీ4 పాలసీ, ఎంఎస్‌ఎంఈలకు ఆర్థిక భరోసా, ప్రాథమిక రంగానికి రుణాలు, డ్వాక్రా రుణాలు వంటి అంశాలను ప్రస్తావించారు. అలానే ముద్ర రుణాలు, పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా, టిడ్కో ఇళ్లు, రూరల్ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్ వర్క్ విస్తరణ సహా పలు అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు. ముఖ్యంగా మిగతా 2

### విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి

## వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి

### సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన వైఎస్ షర్మిల



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మిగతా 2

### నూతన వైసిపి పలు విభాగాల సారధులను

## అభినందించిన ఎమ్మెల్సీ తోట

3



## రంగరాజన్‌ను పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2

### మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా

## అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

3



# ఎడిటర్ వాయిస్

## సామాజిక రుగ్మత

సమాజంలో భాగమే కానీ సాధారణ జీవితం గడపలేరు. అందరితో సమానమే అయినా ఆత్మవిశ్వాసంతో మనలేరు. శారీరక సమస్యల కంటే కూడా మానసిక వైకల్యం వారికి ప్రతిబంధకమౌతుంది. న్యూనతా భావానికి గురి చేస్తుంది. 'కనబడే వికలం కన్న మదిలో వైకల్యమున్న మహా ప్రమాదకరము దీన్ని ఎరిగి మసలుమన్న' అంటారో కవి. ఇదో సంక్లిష్ట వాస్తవ స్థితి. పరిజ్ఞానం, ప్రవర్తన వంటి అంశాలకు సంబంధించి కనిస్తుంది. ఏది నిజమో ఏది కాదో చెప్పలేని పరిస్థితిలో వుంటారు. ప్రతి 8 మందిలో ఒకరు చొప్పున ప్రపంచవ్యాప్తంగా 97 కోట్ల మంది మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. ఈ వైకల్యానికి వారు బాధ్యులు కాకున్నా సామాజిక వివక్ష, మానవహక్కుల ఉల్లంఘనను ఎదుర్కొంటున్నారు. అందరూ వున్నా, అన్ని హక్కులూ వున్నా ఏమీ వినియోగించుకోలేని వారుగా బతికేస్తున్నారు. వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితి. కొన్నిసార్లు వారికివారే హాని చేసుకోవడమో, ఇతరులకు హాని చేయడమో చేస్తుంటారు. ఏ వైకల్యం లేని మనిషి జీవితం సాఫీగానే సాగిపోతుంది. చిన్న వైకల్యం వున్నా అది జీవితాంతం వారిని పీడిస్తుంది. కొందరు పుట్టుకతో ఆరోగ్యవంతులుగా పుట్టినప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారుతుంటారు. మొదట్లో దీన్ని తేలిగ్గా తీసుకోవడంతో సమస్య జటిలంగా మారుతుంది. చాలా మందికి మానసిక వైకల్య సమస్యలపై నిశితమైన పరిశీలన లేకపోవడం, ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందించలేకపోవడం, మానసిక వైకల్యం వున్నవారికి చికిత్స చేసే వైద్యులు అందుబాటులో లేకపోవడం వంటివి కారణమౌతున్నాయి. తమ పిల్లలకు మానసిక వైకల్యమని చెప్పుకోడానికి కూడా భయం. బంధువుల్లో పరువు పోతుందనో, చులకనైపోతామనో దాచిపెట్టే ప్రయత్నం చేస్తుంటారు. ఈ రుగ్మతలున్న వారు తేడాగా ప్రవర్తిస్తుంటారు. లేదా ఇతరుల దృష్టిలో వింత ఆలోచనలు, ప్రవర్తన వున్నవారిగా కనిపిస్తుంటారు. 'ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని మందలించిన తల్లిపై కత్తితో దాడి చేయడంతో, ఆమె అక్కడికక్కడే చనిపోతుంది. అతనికి మతి స్థిమితం సరిగాలేదని బంధువులు చెబుతుండగా, అప్పుడప్పుడు బట్టలు వేసుకోకుండానే ఇంట్లో తిరిగేవాడని పనిమనిషి చెబుతుంది.' ఇదొక ఉదాహరణ మాత్రమే. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు నుంచే ఈ సమస్య ప్రారంభమౌతుంది. మానసిక రుగ్మతలు, మానసిక వైకల్యం వంటివన్నీ ఒకేలా వుండవు. ఈ బలహీనతలు పెరిగి పెద్దదవడానికి కుటుంబ సభ్యులు కూడా కారణమౌతున్నారని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. మానసిక వైకల్యాన్ని పరువుకు సంబంధించిన అంశంగా చూస్తున్నారే తప్ప ఇదొక అనారోగ్య సమస్య అని, అన్ని రోగాల మాదిరిగానే చికిత్స చేయించాలన్న భావనతో చూడలేకపోతుండం కూడా ఒక సామాజిక రుగ్మత. ఆందోళన, నైరాశ్యం వంటి మానసిక రుగ్మతలు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రబలుతున్నాయి. వారి విపరీత ప్రవర్తన వల్ల ఎటువంటి అనర్థాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబంతో పాటు సమాజానికి వుంది. అందరిలాగే సమాన గౌరవం, జీవించే హక్కు వారికీ వుంది. మానసిక వైకల్యం కారణంగా ఎవరినీ వివక్షకు గురి చేయకూడదని ఐరాస స్పష్టంగా చెబుతోంది. ముఖ్యంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న చాలామందికి సమర్థవంతమైన సంరక్షణ, చికిత్స అందుబాటులో లేదు. సరైన సమయంలో సరైన చికిత్స అందించడం ద్వారా వారిని మామూలు మనుషులుగా తీర్చిదిద్దవచ్చు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## పవన్ కల్యాణ్‌కు వైరల్ ఫీవర్

ఉండాలని కోరుకున్నారు. అయితే దీనిపై స్పందిస్తూ పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌కు పవన్ కల్యాణ్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీరు నాపై చూపిన సానుభూతి, విషెస్, మీ మాటలు నాకు అపారమైన శక్తినిచ్చాయి" అని పవన్ కల్యాణ్ రీ ట్వీట్ చేశారు.కాగా ఇటీవల పవన్ కల్యాణ్ అనారోగ్యానికి గురయ్యారు. ఆయన వైరల్ ఫీవర్‌తో పాటు స్పాండిలైటిస్‌తో బాధపడుతున్నా రు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం పవన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. కొన్ని రోజుల క్రితం జరిగిన ఏపీ కేబినెట్ సమావేశానికి కూడా పవన్ కల్యాణ్ హాజరు కాలేదని సమాచారం. పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న జన సైనికులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నారు.

చిలుకూరు అర్చకుడిపై దాడి.. పవన్ కల్యాణ్ సీరియస్

చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు.రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. "టెంపుల్ మూమెంట్ " అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## ప్రధాని మోడీ పరీక్షా పే చర్చ

ప్రధాని మోడీ అన్నారు. మనం రోబోలం కాదని.. మనుషులమని చెప్పారు. క్రీడల ద్వారా రోజంతా పడిన శ్రమ, ఒత్తిడి అంతా పోయి ఉపశమనం లభిస్తుందన్నారు. విద్యార్థులకు రిలాక్సేషన్ అవసరమని తెలిపారు. స్టూడెంట్స్ రోబోలు కాదని.. వాళ్లను ఒకే చోట బంధించి పుస్తకాల పురుగుగా మార్చేయడం సరికాదన్నారు మోడీ. వాళ్లకంటూ కొన్ని ఇష్టాఇష్టాలు ఉంటాయని.. అవి చేసే స్వేచ్ఛ ఇస్తే చదువులోనూ ముందంజలో ఉంటారని సూచించారు ప్రధాని. పరీక్షలే జీవితం అనుకోవద్దని.. ఇలాంటి ఆలోచన కరెక్ట్ కాదన్నారు మోడీ. స్టూడెంట్స్ ఎగ్జామ్స్, స్కూల్ పాఠాల దగ్గరే ఆగిపోవద్దని.. జ్ఞానాన్ని పెంచుకోవడం మీద కూడా దృష్టి పెట్టాలన్నారు. జ్ఞానం ఎంత పెంచుకున్నా తక్కువేనన్నారు. అలాగని పరీక్షలు-జ్ఞానానికి మధ్య లింక్ పెట్టడం సరికాదన్నారు మోడీ.

## అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూకే హోమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు.అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

## వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతు న్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణిం చారు. సామాజిక న్యాయంపై దృష్టిసారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొ న్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబం ధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్ర బాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటు పల్లి వరకు.. ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతో షంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత.. అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహ దారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహా నగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## మహామండలేశ్వర్ పదవికి రాజీనామా

ఒక వీడియోను సామాజిక మాధ్యమంలో ఆమె షేర్ చేశారు. మమతా కులకర్ణి నియామకంపై ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీ నారాయణ్ త్రిపాఠి, కిన్నర్ అఖారా వ్యవస్థాపకుడు రిషి అజయ్ దాస్ మధ్య విభేదాలు తలెత్తిన నేపథ్యంలో ఆమె తాజా నిర్ణయం తీసుకున్నారు. తన నిర్ణయాన్ని సామాజిక మాధ్యమంలో వెల్లడించారు.'నేను (మహామండలేశ్వర్ మమత నందగిరి) నా పదవికి రాజీనామా చేశాను. ఈ విషయంలో రెండు గ్రూపులు గొడవ పడటం సరికాదు. 25 ఏళ్లుగా నేను సాధ్విగా ఉన్నాను, ఇకముందు కూడా అలాగే కొనసాగుతాను. మహామండలేశ్వర్‌గా నన్ను నియమించడంపై గొడవ పడటం సరికాదు. 25 ఏళ్ల క్రితమే నేను బాలీవుడ్‌ను విడిచిపెట్టాను. అప్పట్నించీ అందరికీ, అన్నింటికీ దూరంగా ఉంటూ వచ్చాను. నా గురించి ప్రజలు రకరకాలుగా స్పందించడం చూశాను. శంకరాచార్య కావచ్చు, మరొకరు కావచ్చు...నన్ను మహామండేలశ్వర్‌గా నియమించడం కొందరికి అభ్యంతరకరంగా తోచి ఉండవచ్చు. నేను కైలాస్‌కో, మానస సరోవర్‌కో వెళ్లనక్కర లేదు. 25 ఏళ్ల తపస్సుతో విశ్వం నా కళ్లముందే ఉంది" అని ఆ వీడియోలో మమతా కులకర్ణి వివరించారు. మహామండలేశ్వర్‌గా మమతా కులకర్ణిని నియమించడంపై అఖారా సాధువులు పలువురు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. దీనిపై రిషి అజయ్ దాస్ చర్యలు తీసుకున్నారు. మమతా కులకర్ణి, లక్ష్మీనారాయమఅ త్రిపాఠిలను పదవుల నుంచి తొలగించారు. దీనిపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. మహామండలేశ్వర్ పదవి నుంచి తనను తొలగించడంపై లక్ష్మీనారాయణ్ త్రిపాఠి అభ్యంతరం వ్యక్తం చేశారు. అఖారా నుంచి 2017లో బహిష్కృతుడైన అజయ్ దాస్ తనను పదవి నుంచి తొలగించడం ఏమిటని ఆయన నిలదీశారు.

## మా హృదయం తరుక్కుపోతోంది.. ట్రంప్

నియంత్రణలోకి తెచ్చుకుంటామని కొన్ని రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ కాల్పుల విరమణ ఒప్పందం అమలు చూస్తుంటే మా సహనం నశిస్తోందని.. ముందుగా చెప్పినట్టుగానే గాజా ప్రాంతాన్ని ఆక్రమించుకుంటామని తన వాగ్దానాన్ని పున రుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉంటానని అమెరి కా అధ్యక్షుడు చెప్పడంతో.. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమ ణ ఒప్పంద సమయాన్ని పొడిగించాలని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుపై ఒత్తిడి పెరుగుతోంది.వారి పరిస్థితి చూస్తే మనసు చలించిపోతోంది.. దాదాపు 491 రోజుల పాటు తమ బందీలుగా ఉన్న ముగ్గురు ఇజ్రాయెలీలను ఇటీవల హమాస్ విడుదల చేసింది. విడుదలైన తర్వాత కృంగి కృశించిపోయి ఆందోళనకరంగా మారిన ఎల్ షరాబీ(52), ఒహాద్ బెన్ అమి (56), ఓర్ లెవీల పరిస్థితి చూసి ప్రపంచం మొత్తం అవాక్కయ్యింది. గతంలో, ఇప్పటి ఫోటోలు సోషల్ మీడియా అంతటా వైరల్ అవు తున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. నెలల తరబడి ఆహారం లభించక దీన స్థితిలో గడిపిన వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని.. హొలోకాస్ట్ బాధితుల్లా బందీలు కనిపిస్తున్నారని అన్నారు. ఇక మా సహనం నశిస్తోందని.. అమెరికా పాలస్తీనా భూభాగాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటుందనే తన ప్రతిజ్ఞను పునరుద్ఘాటించారు. తమ ఆధ్వర్యంలో శిథిలమైన గాజా పునర్నిర్మాణం సాధ్యమవుతుందని.. హమాస్ బలపడకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**గాజా కారిడార్ నుంచి ఇజ్రాయెల్ దళాల ఉపసంహరణ..**

ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ చర్చల రెండవ రౌండ్ ఫిబ్రవరి 3న ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఇజ్రాయెల్, హమాస్ మొదటి ఒప్పందం అమలులో పెద్దగా పురోగతి సాధించలేదు.

## బ్యాంకర్లు సహకరించాలి

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయని.. అగ్రికల్చర్ స్థానంలో హార్టి కల్చర్ వస్తోందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదని.. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పని చేయాలన్నారు. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని చంద్రబాబు కోరారు. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసిందని.. పీఎం సూర్య ఘర్ కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ ఇవ్వడమే లక్ష్యమన్నారు.

'తల్లికి వందనం'లో కోత, అరులు వీరే - నిబంధనలు..!!

ఏపీ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు పై కసరత్తు ప్రారంభించింది. లబ్దిదారులు.. ఆర్థిక భారం పైన లెక్కలు సిద్దం చేస్తోంది. తాము అధికారంలోకి వస్తే బడికి వెళ్లే ప్రతీ విద్యార్థి తల్లి ఖాతా లో రూ 15 వేలు చొప్పున జమ చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. తాజాగా ఈ పథకం వచ్చే విద్య సంవత్సరం నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో, లబ్దిదారులకు ఒక ఏడాది పథకం అమలు కానట్లే. అదే సమయంలో కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలుకు సంబంధించిన నిబంధనలను ఖరారు చేసింది. అమలు పై కసరత్తు వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అమ్మ ఒడి పథకానికి కూటమి ప్రభుత్వం తల్లికి వందనంగా పేరు మార్పు చేసింది. వైసీపీ ప్రభుత్వం రూ 15 వేలు ఇస్తామని చెప్పి పాఠశాలల నిర్వహణ పేరుతో కోత వేసి తొలుత రూ 14 వేలు, ఆ తరువాత రూ 13 వేలు చొప్పున అమలు చేసింది. కూటమి పార్టీ ల నేతలు తాము అధికారంలోకి వస్తే ఎలాంటి కోతలు లేకుండా ఎంత మంది పిల్లలు ఉంటే అం త మందికి వారి తల్లుల ఖాతాల్లో రూ 15 వేలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ లో కొలువు తీరిన కూటమి ప్రభుత్వం ఈ పథకం పైన తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 2024 లో పథకం అమలు చేయకుండా 2025 జూన్ లో అమలు చేయాలని డిసైడ్ అయింది.

ఈ ఏడాది జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో ఈ పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనుంది. దీంతో, ఇక నుంచి ప్రతీ ఏటా అమలు చేసినా.. నాలుగేళ్లే ఈ పథకం అమలు కానుంది. లబ్ది దారులకు ఒక ఏడాది నిధులు కోత పడనున్నాయి. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. ఇక, ఈ పథకం అమలు కోసం దాదాపు రూ 10,300 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇదే సమయంలో విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. 2025-26 బడ్జెట్‌లో ఈ పథకానికి నిధులు కేటాయింపులో భాగంగా ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు. విధి విధానాలు ఈ పథకం అమలుకు సంబంధించిన విధి విధానాల పైన అధ్యయనం కొనసాగుతోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ను సమీక్షిస్తున్నారు. ఆదాయ పన్ను చెల్లింపు దారులు..తెల్లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగించేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగులు కలిగి ఉన్నవారికి పథకం అందటం లేదు. ఇక, ఇప్పుడు కొత్త నిబంధనలను అధికారికంగా ఖరారు చేయాల్సి ఉంది. విద్యుత్ వినియో గం, కారు ఉండటం వంటి నిబంధనలను గతంలో వ్యతిరేకించిన కూటమి నేతలు ఇప్పుడు మినహాయింపు ఇస్తారా.. లేక, కొనసాగిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. దీంతో.. తల్లికి వందనం నిధులు జూన్ లో జమ అవుతాయని స్పష్టత వచ్చినా.. అర్హత, మార్గదర్శకాల పైన లబ్ది దారుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.

## రంగరాజన్‌ను పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. రాజేంద్రనగర్ డీసీపీ మాట్లాడుతూ.. మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు.అయితే 2022లో రామరాజ్యం పేరుతో సోషల్ మీడియాలో సంస్థను కొవ్వూరి వీర రాఘవ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. ఆ క్రమంలో సోషల్ మీడియాలో భగవద్గీత శ్లోకాలతో పాటు హిందువులు.. ఈ సంస్థలో చేరే విధంగా వీడియోలు పోస్ట్ చేశాడన్నారు. ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రూ. 20 వేలు జీతం ఇచ్చే విధంగా ప్రకటనలు చేశాడని తెలిపారు.ఈ నేపథ్యంలో రాఘవ రెడ్డి మాటలు నమ్మి దాదాపు 25 మంది ఈ రామరాజ్యం ఆర్మీలో చేరారన్నారు. ఈ జనవరి 24వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తణుకు పట్టణంలో వీళ్ళంతా సమావేశమయ్యారని వివరించారు. ఇక గుంటూరు జిల్లా కోటప్పకొండలో తల రూ. 2 వేలు చెల్లించి యూనిఫామ్ కుట్టించుకున్నారని తెలిపారు.అయితే ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం వీరంతా చిలుకూరుకు మూడు వాహనాల్లో వెళ్లి.. రంగరాజన్‌పై దాడి చేశారన్నారు. అయితే వీరంతా ఈ దాడికి పాల్పడే ముందు యాప్రాల్‌లో కలిసి ఫోటోలు దిగారన్నారు. నల్లని దుస్తులు ధరించిన 20 నుంచి 25 మంది రంగరాజన్ నివాసానికి మూడు వాహనాల్లో వచ్చారని చెప్పారు. ఆర్థికంగా సపోర్ట్ చేయడంతోపాటు "రామరాజ్యం ఆర్మీ"లో వ్యక్తులను రిక్రూట్ చేయాలంటూ రంగరాజన్‌ను వారు డిమాండ్ చేశారన్నారు.అందుకు ఆయన అంగీకరించ లేదన్నారు. దీంతో ఆయనపై దాడి చేశారని.. దీంతో ఫిబ్రవరి 8వ తేదీన తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు. అయితే అదే రోజు.. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే ఈ రోజు.. ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ఇద్దరు మహిళలతోపాటు ఐదుగురిని అరెస్టు చేసామని వివరించారు.చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొనేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. అలాంటి దేవాలయంలో రంగరాజన ప్రధాన అర్చకుడిగా ఉన్నారు. ఆయన తండ్రి సౌందర్ రాజన్ సైతం ఇదే దేవాలయంలో అర్చకునికా విధులు నిర్వహించారు. ఇక ఈ దేవాలయం ప్రధాన అర్చకుడి రంగరాజన్ పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలన ఘటనగా మారిన విషయం విధితమే.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం
ఫిబ్రవరి/11/2025






www.viswamvoice.com


### నూతన వైసిపి పలు విభాగాల సారధులను

## అభినందించిన ఎమ్మెల్సీ తోట



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట విజయలక్ష్మినగర్‌లోని వైసిపి కార్యలయంలో ఇటీవలే ప్రకటించిన పలు విభాగల కన్వీనర్ లను అభినందించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. మండపేట మున్సిపల్ విభాగం వైసిపి కన్వీనర్‌గా పిల్లి శ్రీనివాస్, సంస్కృతిక విభాగం కన్వీనర్ కొనగళ్ళ ఏ యూ భాస్కరరావు,సోషల్ మీడియా విభాగం కన్వీనర్ జొన్నపల్లి సత్తిబాబు లను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజుబాబు, విప్ పోతంశెట్టి ప్రసాద్, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ ముమ్మిడి వరపు బాపిరాజు, సీనియర్ నాయకులు జిన్నూరి సాయిబాబా, పెంకే వెంకటరావు పాల్గొన్నారు.

### కాకినాడ జిల్లా ఎస్పి బిందు మాధవ్‌ని

## మర్యాదపూర్వకంగా కలిసిన కడలి ఈశ్వరి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ మరియు జనసేన ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ కడలి ఈశ్వరి తనయుడు శివతో సోమవారం నాడు కాకినాడ జిల్లా ఎస్పి కార్యాలయంలో ఇటీవల నూతనంగా పోలీస్ అధికారిగా నియమించ బడిన ఎస్పి బిందు మాధవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లాలో పేకాట గుండాట కోడిపందాలు ఇతర అసాంఘిక చెడు మార్గాల్లో నడుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మద్యానికి డ్రగ్స్‌కి బానిస అవుతున్న యువతను గుర్తించి సరైన దారిలో పెట్టాలని కోరారు.

### ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

## రాజశేఖర్ నామినేషన్‌కి భారీగా తరలి వెళ్లిన శ్రేణులు

**- కార్ల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ**



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి నుంచి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ఏలూరులో సోమవారం నామినేషన్ వేస్తున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నియోజకవర్గ కూటమి శ్రేణులతో 50 కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. కూటమి శ్రేణులతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనితీరు పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్రంలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. యువత భవిష్యత్ కోసం, ఉపాధి అవకాశాలు కోసం చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుబంధ విభాగాలతో పార్టీ బలోపేతం

**- మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి**
**- మర్యాదపూర్వకంగా కలిసిన అనుబంధ విభాగాల అధ్యక్షులు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ ఆదేశాల అనుగుణంగా అలాగే కొత్తపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి నియమించిన జిల్లా మరియు కొత్తపేట నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా మన్యం వీరబాబు నియమించబడ్డారు. కొత్తపేట నియోజకవర్గ సోషల్ మీడియా విభాగానికి నెల్లి రాజు, మైనారిటీ సెల్ విభాగానికి విజయ సుందరం, గ్రీవియన్స్ విభాగానికి నాయుడు ప్రసాద్, కార్మిక విభాగానికి అలుగోజు శ్రీనివాసరావు, ఎస్‌టి సెల్ విభాగానికి కంపసతి పట్టాభి నియమించబడ్డారు. మమ్మల్ని అనుబంధ విభాగాలకు అధ్యక్షులుగా నియమించిన చిర్ల జగ్గిరెడ్డి కి కృతజ్ఞతలు చెబుతూ ఇచ్చిన బాధ్యతలపై కష్టపడతామని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని అలాగే చిర్ల జగ్గిరెడ్డిని ఎంఎల్ఏ చేసేవరకూ శ్రమిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంకా కష్టపడే నాయకులు, కార్యకర్తలకి కచ్చితంగా ఉన్నత స్థానాలలో పెట్టేలా కృషి చేస్తాను అలాగే 2019 నుండి 2024 మధ్యలో కార్యకర్తలు నిరుత్సాహం విషయం తెలుసుకుని జగన్మోహన్ రెడ్డి కూడా కార్యకర్తలకి ఈసారి పెద్దపీట వేస్తానని చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా

# అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా జిల్లాలో వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లో నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకర్లు అధికారులతో కలెక్టర్ సమావేశమై అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా జిల్లాలో వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగు పరచుకునే అంశంపై సమీక్షించి అధికారులు బ్యాంకర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ వ్యవస్థాపకులు(అగ్రి ఎంటర్ప్రెన్యూయర్స్), రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి సంస్థలు, స్టార్టపులు, రాష్ట్ర ప్రయోజత ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు తదితరాలకు వ్యవసాయం మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద బ్యాంకులు ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తాయన్నారు. ఈ పథకం కింద గ్రామీణ స్థాయిలో వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయడానికి, గిడ్డంగులు, ప్యాక్ హౌసులు, సార్టింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, లాజిస్టిక్ సౌకర్యాలు, ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు, రైపనింగ్ చాంబర్లు, కమ్యూనిటీ వ్యవసాయ ఆస్తులను నిర్మించడానికి ఇతర ఆచరణీయ ప్రాజెక్టులను నిర్మించుకోవడానికి ఫైనాన్సింగ్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఫైనాన్సింగ్ సౌకర్యం కింద రెండు కోట్ల రూపాయల వరకు అన్ని రుణాలకు సంవత్సరానికి 3 శాతం వడ్డీ రాయితీ చొప్పున 7 సంవత్సరాల వరకు వడ్డీ రాయితీ ఉంటుందని మొత్తం ప్రాజెక్టు ఖర్చులో పది శాతం వాటాను రుణ గ్రహీతలు అందించాలన్నారు. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం మీద క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి వ్యవసాయంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రైతులు, సహకార సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాలు , వ్యవసాయ మార్కెట్ కమిటీలు తదితరాలకు ఏ ఏ ప్రాంతాలలో ఏ ఏ ప్రాజెక్టుల అవసరం ఉందో తెలుసుకొని సంబంధిత ప్రాజెక్టుల డిపిఆర్లను సిద్ధం చేసి నివేదిక సమర్పించాలన్నారు. వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులతో సమావేశమై వారికి అవసరమైన వ్యవసాయ పరికరాలు కొనుగోలు చేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి అవసరమైన ప్రాజెక్టుల వివరాలను నివేదిక రూపంలో రెండు వారాలలోపు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ వైయస్ నాయుడు, లీడ్ బ్యాంకు మేనేజర్ వర్మ, జెడి అగ్రికల్చర్ బోసు బాబు, ఏడి మార్కెటింగ్ విశాలాక్షి బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎస్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ - ఎమ్మెల్యే వేగుళ్ళ**





**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేటలో ఎంపీఎస్ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 2000 సంవత్సరంలో ఈ ప్రారంభించిన ఈ సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకోవడంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు వేలాదిగా హాజరయ్యారు. మండపేట ఎమ్మెల్యే,రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఏసిబి మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు కార్యక్రమానికి సభాధ్యక్షత వహించారు. తొలుత ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత చిన్నారావు మాట్లాడుతూ అప్పుడే పాతికేళ్ల గడిచిపోయాయి అంటే ఆశ్చర్యంగా వుందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మాట్లాడుతూ ఎంపీఎస్ తో తనకు 20 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. దాదాపుగా ప్రతి సంవత్సరం స్కూల్లో జరిగే కార్యక్రమాలకు హాజరవుతూనే ఉంటానన్నారు. అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాల ఉనికి కాపాడటంలో ఎంపీఎస్ పాత్ర అమోఘమని కొనియాడారు.సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. అనంతరం పలు తరగతుల మెరిట్ విద్యార్థులకు అతిథులు చేతులు మీదుగా మెడల్స్ బహూకరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు డాన్సులతో, మనసుకు ఆహ్లాదాన్ని ఇచ్చే భక్తి పాటలతో, సందేశాలను ఇచ్చే నాటికలతో, ఒళ్ళు గగుర్పొడిచే కరాటే విన్యాసాలతో, కంట తడి పెట్టించే బుర్ర కథ ప్రదర్శనతో అందరినీ అలరించారు. లైవ్ లో అప్పటికప్పుడు విద్యార్థులు అతిథుల చిత్రాలను తలక్రిందులుగా చిత్రీకరించి అందరినీ అబ్బురపరిచారు. అనంతరం ఆయా పెయింటింగ్ లను అతిథుల కు బహుమతులుగా అందజేశారు. మండపేట టౌన్ ఎస్.ఐ హరికోటి శాస్త్రి కార్యక్రమంలో లక్కిడిప్ తీసి తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ స్కూళ్ల నిర్వాహకులు, ఎంపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై

## కేంద్రమంత్రితో చర్చించిన ఎమ్.పి.హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాతో సహా, రాష్ట్రంలో వివిధ విద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై చర్చించేందుకు, కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి(ఇండిపెండెంట్ ఛార్జ్) జయంత్ చౌదరిని కలిశాను. కొత్తగా ఏర్పాటైన కోనసీమ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని వారిని కోరాను.అదే సమయంలో తక్షణమే జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని వినతిపత్రం అందించాను. ఐటీఐ కాలేజీల ఆధునికీకరణ త్వరిత గతిన పూర్తి చేసి విద్యార్థులు పారిశ్రామిక అవసరాలకు తగిన నైపుణ్యాలను పెంచుకునేలా తయారు చేయా ల్సిన ఆవశ్యకత గురించి వివరించాను. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి, విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు పెంపొందించాల్సిన అంశాన్ని ప్రస్తావించాను. నా వినతులు, విజ్ఞప్తులు సావధానంగా విన్న మంత్రి అన్ని విషయాలకు సానుకూలంగా స్పందించారని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు

### పిల్లి దంపతులను మర్యాద పర్వకంగా కలిసిన

## రేషన్ డీలర్స్ అసోసియేషన్

**- ప్రజలకు సంతృప్తికర సేవలు అందించండి - రేషన్ డీలర్లను కోరిన పిల్లి దంపతులు**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తిలను నూతనంగా ఎన్నికైన కాకినాడ రూరల్ రేషన్ డీలర్ల అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. నూతన కమిటీను పిల్లి దంపతులు అభినందించారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ ప్రజలకు సేవల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. పిల్లి దంపతులని కలిసిన వారిలో గౌరవ అధ్యక్షుడు కోటిపల్లి శ్రీనివాసు, ఉపాధ్యక్షురాలుసువర్ణ కుమారి సభ్యులు కాళ్ళ లక్ష్మణరావు,వాసంసెట్టి త్రిమూర్తులు, గీసాల శ్రీను, బి.కేదార్నాథ్, చింతపల్లి అర్జున్, రేపూరి శ్రీను, కాశీ, తూరంగి బుజ్జి తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న

## ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.

# ముగిసిన మార్నింగ్ ఫ్రెండ్స్ టోర్నమెంట్

**- విజేతలకు బహుమతులు అందించిన అయినవిల్లి రాజేష్**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట పట్టణంలో గత వారం రోజుల నుండి హెూరా హెూరీగా జరుగుతున్న మార్నింగ్ ఫ్రెండ్స్ క్రికెట్ పోటీలు సోమవారం నాడు జరిగిన ముగింపు మ్యాచ్ తో ముగిసింది. ఈ కార్యక్రమంలో భారతి ట్రాన్స్పోర్ట్ అధినేత అయినవిల్లి రాజేష్ మాట్లాడుతూ నేటి తరంలో క్రీడలు అనేవి మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో విజేతలు చంటి లయన్స్,రన్నర్స్ కిరణ్ కిల్లర్స్‌కు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలచర్ల లీల కృష్ణ, రావూరి దుర్గాప్రసాద్, అప్పాజీ,రవి, కడియాల శ్రీను, జెట్టి మణి, మహేష్,తదితరులు పాల్గున్నారు.

# ఎమ్మెల్సీగా రాజశేఖర్‌ని గెలిపించుకుందాం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ కడలి ఈశ్వరి పిలుపు**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఫిబ్రవరి 27న జరగబోవు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా పేరా బత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని జిల్లాలో ఉన్న కూటమి నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటో నెంబర్ రాసి ఓట్లు వేసెల పట్టభద్రులను కోరారు. సోమవారం నాడు ఏలూరు కలెక్టరేట్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరుపున నామినేషన్ వేసిన పేరా భక్తుల రాజశేఖర్‌కు మద్దతుగా కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో గుడారు గుంట నుండి భారీ సంఖ్యలో కార్లలో ర్యాలీగా బయలుదేరిన కూటమి నాయకుల కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మొన్న నేత్రవైద్య శిబిరం..
# నేడు కళ్ళజోళ్ళ పంపిణీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి పూర్వపు పంచాయతీ కార్యాలయంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) నేతృత్వంలో ఈ నెల 1వ తేదీన నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరం విజయవంతమైంది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ముగ్గురు వైద్య నిపుణుల బృందం సుమారు 71 మంది నేత్ర రోగులకు ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలను నిర్వహించారు. వీరిలో కళ్ళద్దాలు అవసరమైన వారికి నెల్లిపూడి జనసేన పార్టీ కార్యాలయంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, నెల్లిపూడి జనసేన అధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి) సోమవారం ఉదయం కళ్ళద్దాలను పంపిణీ చేశారు. ఈ కళ్ళద్దాలను అందుకున్న వారిలో కొంత వరకూ కొనుగోలు స్థోమత ఉన్నవారు నామ మాత్రపు ధరలకు కొనుగోలు చేసుకున్నారు. ఇక నెరా కొనుగోలు శక్తి లేని నిరుపేదలైన 10 మందికి మాత్రం బుజ్జి తన సొంత సొమ్ములు రూ 6,000 లను వెచ్చించి కళ్ళ జోళ్ళను కొని ఆ పది మందికీ ఉచితంగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో జీవన పర్యావరణ పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు జక్కల నాగ సత్యనారాయణ పాల్గొన్నారు.

# చైల్డ్ కేర్ సెంటర్ల విద్యార్థులకు అత్యవసర సమయాల్లో ఉచిత వైద్యం..

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమ హాస్టళు , గురుకుల పాఠశాలలు, చైల్డ్ కేర్ సెంటర్లలో ఉండి చదువుకుంటున్న పిల్లలకు అత్యవసర సమయంలో ఉచితంగా వైద్యం అందించడానికి ఐసిఐసిఐ లాంబార్డ్ సంస్థ మొబైల్ అప్లికేషన్ను అభివృద్ధి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లో ఐసిఐసిఐ లాంబార్డ్ సంస్థ ప్రతినిధులు పిల్లలకు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించడానికి అభివృద్ధి చేసిన మొబైల్ యాప్ ను ఎలా వినియోగించాలో అనే అంశంపై జిల్లాలోని సాంఘిక, వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు తదితరులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు కొంతమంది తెలియక నాన్ క్వాలిఫైడ్ డాక్టర్స్ దగ్గరికి వెళ్లి చికిత్స పొందుతున్నారని.. సంబంధిత నాన్ క్వాలిఫైడ్ డాక్టర్లు సరైన వైద్య పద్ధతులు పాటించకపోవడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. దేశంలో అస్సాం, పంజాబ్ రాష్ట్రాల తర్వాత కోనసీమ ప్రాంతంలోని హెపటైటిస్– సి వ్యాధి ఎక్కువగా ప్రబలిందన్నారు. దీనికి ప్రధాన కారణం స్టెరిలైజేషన్ చేయని సిరంజులు వాడటమన్నారు. 1970 సంవత్సరం నుంచి 2000 వరకు స్టెరిలైజేషన్ పద్ధతులను పాటించకపోవడంతో జిల్లాలో హెపటైటిస్– సీ బాగా వ్యాప్తి చెందిందన్నారు. వసతి గృహాలు గురుకుల పాఠశాలలు చైల్డ్ కేర్ సెంటర్ లో ఉన్న విద్యార్థులకు ప్రమాదాలు జరిగినప్పుడు, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే దగ్గరలో క్వాలిఫైడ్ డాక్టర్లు ఉన్న ఆసుపత్రులకు నర్సింగ్ హెూమ్లకు మాత్రమే తీసుకెళ్లాలని సంక్షేమ అధికారులు, ప్రిన్స్ పాల్లకు సూచించారు. డబ్బులు లేని కారణంగా తక్కువ ఖర్చు తో వైద్యం అందుతుందని నాన్ క్వాలిఫైడ్ డాక్టర్స్ దగ్గరకు తీసుకెళ్తే సమస్యలు ఎక్కువ అవుతాయని.. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రమాదాలు జరిగినప్పుడు, విద్యార్థులు రోగాల బారిన పడిన సమయంలో ఉచితంగా వైద్యం అందించేందుకు ఐసిఐసిఐ లాంబార్డ్ సంస్థతో ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడానికి ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ సంస్థ ఒక మొబైల్ అప్లికేషను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సంబంధిత మొబైల్ అప్లికేషన్ లో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, చైల్డ్ కేర్ సెంటర్ లకు దగ్గరలో ఉన్న ఆసుపత్రులను నర్సింగ్ హెూమ్లను మ్యాప్ చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు సంబంధిత మొబైల్ అప్లికేషన్ పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో సంబంధిత అప్లికేషన్ ఉపయోగించుకొని విద్యార్థులకు ఉచిత వైద్యసేవలందించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జ్యోతిలక్ష్మి దేవి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పి సత్య రమేష్, డిఎంహెచ్వో దుర్గారావు దొర,వసతి గృహాల సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా జిల్లాకు పేరు ప్రఖ్యాతలను తీసుకుని రావాలి

**- విద్యార్థులకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతూ విద్య వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా జిల్లాకు పేరు ప్రఖ్యాతలను తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు సోమవారం స్థానిక మండల పరిధిలోని వన్నెచింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థా యిలో మల్టీపర్పస్ మిల్లింగ్ యూనిట్ తయారీ అంశంపై విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను చేసి రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయిలలో పోటీలకు చేరుకున్నారని ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ మల్టీపర్పస్ సైక్లింగ్ ద్వారా ధాన్యంమిల్లింగు, విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఈ యూనిట్లో ఉంద న్నారు. ఈ సందర్భంగా ఆయన మల్టీ పర్పస్ సైకిల్ యూనిట్ పనితీరును పరిశీలిం చారు. కోనసీమ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలో జాతీయ స్థాయికి వెళ్లడం ఎంతో గర్వకారణమని పేర్కొ న్నారు విద్యార్థి దశ నుంచి పరిశోధన దిశగా ఆలోచన శక్తిని పెంపొంది స్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, షేక్ సలీం భాష, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని సందర్శించిన కంబాల శ్రీనివాసరావు

**- ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటన**



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నూతనంగా నిర్మిస్తున్న తూలగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, ఆంధ్రా భద్రాద్రి క్షేత్రాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. తొలుత ఆయనకు వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి సుబ్బారావు,ఆలయ కమిటీ సభ్యులు చాట్ల పుష్పారెడ్డి, రెడ్నం రాజా, పత్రి రమణ, గోగుల వెంకటేశ్వరరావు, తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్తిపాడులోని ఆంధ్రా భద్రాద్రిగా పిలవబడే శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో అడుగు పెట్టగానే ఆహ్లాదకరమైన వాతావరణం ఏదో తెలియని అనుభూతి,ప్రశాంతత కలిగాయన్నారు. నేను ఎన్నో కష్టాలు పడి ఈరోజు ఈ స్థాయికి వచ్చానని, తాను నమ్మిన వారే చాలా సార్లు మోసం చేశారని అయినా కానీ నేనెప్పుడూ కుంగిపోలేదని,నేను భగవంతుడిని నమ్ముకున్నానని, ఈరోజు భగవంతుడే నన్ను ఎవరు మోసం చేయలేని స్థాయికి తీసుకువెళ్లాడని తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు. మన నమ్ముకున్న భగవంతుడు మనకెప్పుడు అండగా ఉంటాడన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బిజెపి నాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్,బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, నరేష్, గణేష్, కృష్ణ,ప్రత్తిపాడు మండల బిజెపి అధ్యక్షులు ఊటా వీరబాబు,అన్నమయ్య కళా క్షేత్ర జిల్లా కన్వీనర్ సానా నూకరాజు నాయుడు,శ్రీరామ సేవక్ సభ్యులు యల్లపు రాం ప్రసాద్, వెలుగూరి హరే రామ్, జయలక్ష్మి, పచ్చారి ప్రసాద్, జువ్వల చినబాబు, పార్థసారథి, కంబాల నారాయణ రావు, నాగ ఆంజనేయులు, వనపర్తి గణేష్, పత్రి గౌరీషు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్.ఎల్.సి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో కూటమి నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమానికి హాజరై, పేరాబత్తుల రాజశేఖర్‌ంను అభినందించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే కందుల దుర్గేష్, జగ్గంపేట టీడీపీ ఎమ్మెల్యే జ్యోతుల నెహు, పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, టీడీపీ నాయకులు ఆకుల రామకృష్ణ, అక్కల సత్తిబాబు, అధికారి బాబ్జి, రాష్ట్ర యస్.సి. నాయకులు పొలమూరి ధర్మపాల్, చెల్లి అశోక్, రేవు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కత్తిపూడిలో ఘనంగా భాష్యం నూతన పాఠశాల ప్రారంభం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కాకినాడ ప్రధాన రోడ్డులో భాష్యం విద్యా సంస్థల శాఖా నూతన పాఠశాల భవనం సోమవారం ప్రారంభమైంది. ఈ బడి భవనంలోని పరిపాలనా విభాగాలను భాష్యం విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేతరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాకేతరామ్ మాట్లాడుతూ 2004 నుంచి 2024 సంవత్సరం వరకూ వరసగా 20 ఏళ్ళ మహిమాన్వితమైన విద్యా సేవారంగ ప్రయాణాన్ని కొనసాగించాం అన్నారు. కాకినాడ జిల్లాలో భాష్యం విద్యా సంస్థల వరుస క్రమంలో కత్తిపూడి శాఖ తొమ్మిదవదని, 2025-26 విద్యా సంవత్సరానికి అందుబాటులోకి వస్తున్న ఈ విద్యా సంస్థలో ఈ తొలి ఏడాది నర్సరీ నుంచి తొమ్మిది వరకూ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, విజయనగరం, తణుకు, అమలాపురం, తెలంగాణా రాష్ట్రంలో మణికొండ, మహేశ్వరం, నాగోల్, ఎకిల్, ప్రగతి నగర్, పటాన్ చెరు, హయత్ నగర్, పీర్జాడి గూడ, ఆల్వాల్, సామనగర్, బ్రాహ్మణపల్లి,



కూకట్ పల్లి, కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరులో రెండు చోట్ల తమ భాష్యం విద్యా సంస్థలను విజయవంతంగా నిర్వహిస్తున్నా మన్నారు. భాష్యం విద్యా సంస్థల్లో పోషణతో కూడిన ఆదర్శవంతమైన నడవడిక, ఉత్తమ విలువలు, ఉన్నత శ్రేణి అత్యుత్తమ విద్యా భోధనను అందిస్తూ ఉన్నామని సాకేతరామ్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇంచార్జ్ వి.గోవిందరాజు మాట్లాడుతూ కత్తిపూడిలో నూతన శాఖను ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలకు, వాద్యార్థులకూ ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెస్ట్ జోన్ ఇంచార్జ్ శ్రీమన్నారాయణరెడ్డి, ఈస్ట్ -2, 3 జోనల్ ఇన్చార్జీలు శ్రీనివాస్, ఆంజనేయులు, కాకినాడ జిల్లా భాష్యం పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, భోధన, బోధనేతర సిబ్బంది, వివిధ గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్ ర్యాలీ

**- మండపేటలో స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేగుళ్ళ**
**- - ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**


**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పెరా బత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న తరుణంలో సోమవారం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ వేసేందుకు కాకినాడ నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్ళారు. మండపేటలో ర్యాలికి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ర్యాలీ ఏలూరు వెళ్లింది. ఈ ర్యాలీలో కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర అంచనాల



కమిటి చైర్మన్, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు.

# ఏలేశ్వరం నడిబొడ్డున ఉన్న బంగారం షాపులో రూ.30 లక్షలు చోరీ

**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు బాలాజీ చౌక్ సమీపంలో సిద్ధానాద్ జ్యువెలర్స్ లో ఆదివారం రాత్రి షాపుకు వెనుక వైపు ఉన్న 9 అంగుళాల గొడను కటింగ్ మిషన్ తో కట్ చేసి లోపలకు చొరబడి చోరీకి చేశారు. వివరాల్లోకి వెళితే ఏలేశ్వరం పట్టణంలో మహారాష్ట్రకు చెందిన జి శివాజీ అనే వ్యక్తి గత 22 సంవత్సరాలుగా నివాసం ఉంటూ బంగారం వెండి వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే ఆయన ఈ షాప్ ని గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన,ఈ ప్రాంతానికి వచ్చి షాపును ఏర్పాటు చేసుకుని వ్యాపారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శివాజీ నిర్వహిస్తున్న సిద్ధనాథ్ జువెలరీ షాప్‌నీ సోమవారం ఉదయం యధావిధిగా ఉదయం 9:30 గంటలకు షాపు తెరిచి చూడగా ఆ షాపుకు వెనుక బాగా నా దొంగలు కన్నం వేసి షాపులో ఉన్న లాకర్లను తెరిచే ప్రయత్నం చేశారు.



అయితే ఆ లాకర్లో చిన్న లాకర్ ఓపెన్ దానిలో ఉన్న 30 కేజీల వెండి సుమారు 25 లక్షల రూపాయలు విలువ ఉంటాయని, అలాగె 60 గ్రాముల బంగారు నగలు సుమారు 5 లక్షలు రూపాయలు విలువ గలవి ఉంటాయని అవి చోరీకి గురికాగా, పెద్ద లాకరు ఓపెన్ చేయడం వారికి సాధ్యం కాలేదు అన్నారు.షాపులో ఏర్పాటుచేసిన అరల్లో ఉన్న సుమారు 20 వెండి గ్లాసులు, మరో కంచం తో పాటు లక్ష రూపాయలు విలువ ఉంటాయని,ఆవేదన చెందుతూ వెల్లడించారు. షాపులో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, వాటికి సంబంధించిన హార్ట్ డిస్క్ ను దొంగలించారని, షాప్ యజమాని శివాజీ వెల్లడించారు. తాను ఉదయం షాపు తెరిచి పూజ చేసుకునేందుకు వెళ్ళగా ఈ దొంగతనం జరిగినట్లు గుర్తించాలని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాను ఫిర్యాదు చేసిన వెంటనే ప్రత్తిపాడు సిఐ పి సూర్య అప్పారావు, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, సంఘటన స్థలాన్ని చేరుకుని చోరీ జరిగిన విషయాలను షాపు యజమాని అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. అలాగే డాగ్స్ స్క్వాడ్ని రప్పించి, సంఘటన స్థలానికి తీసుకుని వెళ్లి పరిశీలింప చేయగా షాప్ క వెనుకను ఉన్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువ వరకు వెళ్లి నీరు ఉండడం వల్ల అక్కడి నుండి వెనుతిరిగినట్లు పోలీసులు తెలిపారు.

## షీలాది గ్లోబల్ స్కూల్లో ఘనంగా కలర్స్ డే వేడుకలు




**- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు.**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ షీలాది గ్లోబల్ స్కూల్లో కరస్పాండెంట్ గరగ పద్మావతి ఆధ్వర్యంలో పర్పుల్ కలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం విద్యార్థిని విద్యార్థులు కలర్స్ డే సందర్భంగా వివిధ కలర్స్ దుస్తులు ధరించి, ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకంగా తయారుచేసిన ఆట వస్తువులు, కలర్స్ బెలూన్స్ వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆట,పాటలతో నృత్యాలు చేస్తూ, ఫ్యాషన్ షో తో కేరింతల కొడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది దుర్గాప్రసాద్, రూప,షర్మిల, ప్రియ, డాన్స్ మాస్టర్ వెంకటరమణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని జనసైనికుల ప్రచారం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: సీతానగరం మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ మండల ఇంచార్జ్ మట్టా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి తరుపున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. శాసన మండలి లో డిగ్రీ ఉత్తీర్ణులైన వారి నిరుద్యోగ సమస్యలను అధికమించేందుకు ఉద్యోగాల భర్తీకి,ఉపాధి అవకాశాల కోసం, పట్టభద్రుల యొక్క సమస్యలను శాసనమండలిలో గళాన్ని వినిపించ గల సమర్థవంతమైన నాయకుడు మన పేరాబత్తుల రాజశేఖర్ అని మట్టా వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## నులిపురుగుల నివారణ వలన చిన్నారులలో రక్తహీనత పోషకాల లోపం నివారించవచ్చు

**- అంబేద్కర్ నగర్ యు.పి.హెచ్.సి. డాక్టర్ బొట్టేటి అశోక్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్బెండజోల్ మాత్ర ఇవ్వడం వలన చిన్నారులలో రక్తహీనత, పోషకాల లోపం నివారించవచ్చు నని అంబేద్కర్ నగర్ యు.పి.హెచ్.సి. డాక్టర్ బొట్టేటి అశోక్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజమహేంద్రవరం డి.ఎం.హెచ్.స్కూల్ లో చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తు న్నట్లు తెలిపారు. 1 - 35 సంవత్సరాల వయసు గల అందరు అల్బెండజోల్ మాత్రలను వేసు కోవాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్న లేదా ఇతర మందులు వాడుతున్న పిల్లలు, కిశోరబాలలకు అల్బెండజోల్ మాత్ర ఇవ్వకూడదని, వారికి వ్యాధి తగ్గిన తర్వాత మాత్ర ఇవ్వాలని సూచించారు. కొంత మంది పిల్లలు కిశోరబాలలలో- వికారం, వాంతులు, విరేచనాలు, నీరసం లాంటి దుష్ప్రభావాలు కనిపించవచ్చు. ఇవి తాత్కాలికమే అన్నారు.వీటికి చికిత్స చేయవచ్చునని సూచించారు. ఇలాంటివి జరిగినప్పుడు, పిల్లలను నీడగా ఉన్న బహిరంగ ప్రదేశంలో పడుకోబెట్టాలని, త్రాగుటకు నీరు ఇవ్వాలన్నారు. అల్బెండజోల్ నమలగలుగు మాత్ర అని, పొడి చేయకపోయినా, నమలక పోయి నా అది గొంతులో ఇరుక్కునే అవకాశం ఉందని అన్నారు.మాత్ర పిల్లల గొంతులో ఇరుక్కుంటే, వారిని మీ ఒడిలో బోర్లా పడుకోబెట్టి మాత్ర బయ టకు వచ్చేంత వరకు వీపుపై తట్టాలని సూచించారు. అత్యవసర వైద్య సహాయం కొరకు 104 టోల్ ఫ్రీ నెంబరును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొట్టేటి అశోక్ కుమార్, సిహెచ్ఓ శర్మ, డి పి హెచ్ ఎం ఓ వసంత లక్ష్మి, హెచ్ వి ఎం ఎస్ ఎస్ కుమారి, ఏ.ఎన్.ఎం.భవాని, పీకే రత్నం,ఆశా వర్కర్ల పద్మ,రమ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి గోశాలలో స్వచ్ఛభారత్







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు భాస్కర్ నగర్ ,50 వ వార్డ్ లో గౌతమిగోశాలలో స్వచ్ఛభారత్,మొక్కలు నాటే కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 9:30 వరకు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఫిలాంతర ఫిస్ట్ అద్దంకి రాజా (ఫిలాన్త్రఫిక్ సొసైటీ అధ్యక్షులు),ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.ఎస్. ఎస్.శర్మ ,ఎఫ్.ఎస్.ఎస్. కె.సుధాకర్ పట్నాయక్ ,రాజు పాల్గొన్నారు.ప్రాంగణంలోని ప్లాస్టిక్ కవర్లను,చెత్తను, వ్యర్థ పదార్థాలను,కలుపు మొక్కలను, గాజు,ప్లాస్టిక్ సీసాలను,చెత్తను , తొలగించి,10,12 అడుగుల మొక్కలను నాటడం జరిగింది. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్.ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. వి. ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బిహెచ్.వి. రమాదేవి, కె .మహేశ్వరి, పోలుకొండ సాయి,ఎన్.ఎస్.ఎస్. టీం లీడర్స్ కె.లక్ష్మీ సుమ, హర్షిణి ,వినయ్, మౌనిష్,శ్రావణి ,వంశీ, తేజ ,చిన్న,హర్ష తదితరులు 50 మంది వాలంటీర్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.అనంతరం అద్దంకి రాజాను కె.సుధాకర్ పట్నాయక్ చేతుల మీదుగా డాక్టర్ జి .వి. ఎస్.నాగేశ్వరరావు శాలువ జ్ఞాపికలతో సత్కరించారు. అద్దంకి రాజా మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఎన్నో కళాశాలలో ఉన్నప్పటికిని ఆదిత్య విద్యాసంస్థల లోని వాలంటీర్లకు బహుముఖ ప్రజ్ఞతో పాటు సమాజసేవలో కూడా పాల్గొనేందుకు తర్ఫీదు నిస్తున్నందుకు సంస్థ అధినేతను వాలంటీర్లను అభినం దించారు. ఇంతకుముందు పుష్కరాల్లో కూడా ఆదిత్య వాలంటీర్ల సేవలు అపూర్వ, రానున్న పుష్కరాల్లో కూడా గతంలో చేసిన విధంగానే నగరంలో ఆదిత్య కళాశాల మాత్రమే గాక మిగిలిన విద్యాసంస్థలు కూడా ఇదేవిధంగా పాల్గొని భక్తులకు సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రిఆర్డికి,అడ్వెంచరస్ క్యాంపులకు వెళ్ళిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ హర్షిణి ని కూడా శాలువాతో సత్కరించడం జరిగింది.

ఒకే వారంలో వాలంటీర్లు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆదిత్య అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్.కె.ఎన్. రెహమాన్, రామకృష్ణ చంద్రశేఖర్లు ప్రోగ్రాం ఆఫీసులకు వాలంటీర్లకు తమ అభినందనలు తెలియజేశారు.

## గోదావరి బాలోత్సవం పిల్లల పండగ జూల్కెకి వాయిదా

**- వెల్లడించిన నిర్వహణ కమిటీ ప్రతినిధులు**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎస్కెవిటి డిగ్రీ కళాశాలలో ఈనెల 23, 24 తేదీల్లో జరగాల్సిన గోదావరి బాలోత్సవం మూడో పిల్లల పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయడానికి నిర్ణయం తీసుకు న్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో అసోసియేట్ అధ్యక్షుడు వివిఎస్ఎస్ కృష్ణకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.తులసి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27వ తేదీన జరుగుతాయని ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీ వరకు కొనసాగుతోందని తెలిపారు. మార్చిలో నిర్వహించడానికి ప్రయత్నాలు చేసిన ప్పటికీ వరుసగా మార్చి, ఏప్రిల్ నెలల్లో పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలు, మిగిలిన తరగ తుల పరీక్షలు ఉండటం, ఆ తరువాత వచ్చే వేసవి శెలవులను దృష్టిలో పెట్టుకుని వచ్చే విద్యాసం వత్సరం ప్రారంభమైన తరువాత జూల్కె నెలలో నిర్వహిస్తే మేలన్న నిర్ణయానికి వచ్చామన్నారు. విద్యార్థులకు అప్పుడే విద్యాసంవత్సవరం ప్రారం భమ వుతుందని, ఆహ్లాదకరంగా అందరూ పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జులై నెలలో ఎప్పుడు జరుగుతాయి అనే డేట్స్ స్కూల్స్ తెరిచిన తర్వాత ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థిని, విద్యార్థుల పేర్లు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు తేదీలు ప్రకటించాక వీలు కల్పిస్తామన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు.ఇప్పటికే చాలా మంది రిజిస్టర్ చేసుకున్నారని వారిలో నిరుత్సాహం ఉన్నప్ప టికి జూల్కెలో జరిగే బాలోత్సవంలో పాల్గొనాలని సూచించారు. ఈ అనివార్య కారణా లను అర్థం చేసుకొని తమకి సహకరించాలని వారు కోరారు. ఇప్పటికే డిఇఓ, ఎంఇఓలకు లేఖ ద్వారా బాలోత్స వాన్ని వాయిదా వేస్తున్నట్టు సమాచారాన్ని పంపి పాఠశాలలకు చేరవేసేందుకు ప్రయత్ని స్తున్నా మన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, ఉపా ధ్యక్షులు నవీనకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన భారత త్యాగాలను గౌరవిద్దాం

- గాంధీ - నెహ్రూల కల్పిత చరిత్రను మరిచిపోదాం.
- మానవ హక్కులకు 100శాతం భద్రతను కల్పిద్దాం..
- సమసమానత్వాన్ని ప్రోత్సహిద్దాం..
-పర్యావరణాన్నికాపాడుకుందాం.
- ఆరోగ్యావంతులుగా జీవిద్దాం .
- ఆర్పీసీ అధినేత మేడా శ్రీనివాస్ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నోటు పై నేతాజీ బొమ్మను ముద్రిద్దాం..గర్వంగా జీవిద్దాం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పవిత్రమైన ఓటు హక్కును ప్రజా పాలకులకు కాకుండా రాజకీయ వ్యాపారస్తులకు ఓటు వేయటం కారణంగా ఆర్థిక దోపిడి జరుగుతుంది. లక్షల కోట్ల జాతి ప్రజా సంపదను గుత్తాదిపత్యంగా ఒక వర్గం రాజకీయ కాలకేయులు దోచుకుంటున్నారు. సంపద లేక మురికి జీవితాలు గడుపుతున్న ఓటు హక్కు గల నిరుపేదలు చాలిచాలని జీవితాలు గడుపుతున్నారు . దోచుకుంటున్న సంపద ఎక్కువై పోయి ఆధిపత్యాలు , అఘాయిత్యాలు, దౌర్జన్యాలతో శృతి మించిన పాలకు లుగాను, శాసన కర్తలుగాను వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. రాజ్యాంగేతర శక్తుల వలే న్యాయాలను ,చట్టాలను అవహేళన చేస్తున్నారు.ఇన్ని అనార్థాలకు కారణం ఓటరు ఆలోచించకుండా కులానికో, మతానికో,ఇతర బలహీనతలకో ఓటును దుర్వినియోగం చేసుకోవటమే కారణాలుగా భావించాలి.అందుకే నష్ట పోయిన జీవితాలకు బంగారు భవిష్యత్ ను ఇవ్వటమే లక్ష్యంగా శ్రమిస్తున్న "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" చెప్పేది కోరేది ఒక్కటే మీ ఓటు హక్కును ఇవ్వండి , మీకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించి చూపిస్తాం,పేదరికమే లేని నవ సమాజాన్ని ప్రజల సొంతం చేస్తాం అని ఆయన భరోసా ఇచ్చారు . భారతదేశంలో వాస్తవ చరిత్రను కనుమరుగు చేసేశారు. ఆస్థానంలో గాంధీ ,నెహ్రూల కల్పిత చరిత్రలను బాల్యం నుండి నూరి పోస్తున్నారు.ప్రపంచంలోనే లేని అనితర సాంప్రదాయలు , సంస్కృతులు,యుద్ధాలు , వేదాలు,శాస్త్రాలు, ప్రకృతి సృష్టి , వింతలు,శాస్త్రీయ కళలు,యుద్ధ కళలకు ప్రసిద్ధి గల అఖండ భారతదేశం నేలతల్లి గొప్పతనం అని, వీటిలో ఏ ఒక్క చరిత్రలో కూడా గాంధీ, నెహ్రూల , వారి కుటుంబాల పాత్ర కనపడదని , చివరికి తెల్లదొరల అక్రమ పాలనను తరిమి కొట్టడం లో కూడా గాంధీ – నెహ్రూల వీరోచిత పాత్ర లేదనేది మన నేలతల్లి మీద "అన" గా ప్రతి భారతీయుడు నమ్మాలి, గాంధీ, నెహ్రూల రాజకీయ కుట్ర పూరిత వ్యూహాల తోనే బ్రిటిష్ వారు ఏళ్ల తరబడి భారత్ లో పాలన సాగించ గలిగారాని , ఎందరో భారత వీరులు భారత స్వాతంత్యం కోసం బ్రిటిష్ తూటాలకు బలైన త్యాగాలతోనే భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిందనేది జగమెరిగిన వాస్తవం కాదా ! గాంధీ , నెహ్రూలు స్వాతంత్ర్య పోరాటంలో చూపించిన వారి పాత్ర కోసం ఎలాంటి చర్చకైనా మేము సిద్ధం.. ఒక అబద్ధాన్ని దశాబ్దాలుగా అనేక తరాలకు నిజమునే భ్రమను అధికారికంగా కల్పిస్తు మనలను మనం మోసాగించుకోవటం చారిత్రిక తప్పిదం అవుతుంది . భారతదేశం ఆవిర్భావం నుండి బ్రిటిష్ అక్రమ పాలన వరకు అనేక వీరోచిత పోరాటాలు సాగించి విజయ హసంతో నిలభడిన ఏకైక దేశం భారతదేశం అని గుర్తు చేస్తుంటుంటేనే ఒంటిపై రొమాలు నిక్కపొడు స్తున్నాయి.దేశ రక్షణ కోసం బిడ్డలను కని ప్రాణ త్యాగాలకు అర్పించిన మాతృ మూర్తులు ప్రపంచంలో ఎక్కడా లేరని,అలాంటి మాతృ మూర్తులు భారత్ లో ఉండటం యావత్ భారతీయుల అదృష్టంగా బావించాలని ఆయన ఆనందాన్ని వ్యక్త పరిచారు.

## సాంప్రదాయ నాట్య కళలను ప్రోత్సహిద్దాం-కంబాల

**-నాట్య కళాతరంగిణి-5 నృత్యోత్సవానికి లక్ష 30వేలు వితరణ.**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గాయత్రి నృత్య కళానికేతన్ ఆధ్వ ర్యంలో రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన నాట్య కళాతరంగిణి–5 నృత్యోత్సవం కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,భాజపా నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.నాట్య కళాతరంగిణి –5 నృత్యోత్సవం కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్షా ముప్పై వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ సాంప్రదాయ నాట్య కళలకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. రాజమహేంద్రవరం కళాకారులకు పెట్టింది పేరన్నారు. సాంప్రదాయా నృత్యలను ప్రోత్సహించాలనే సంకల్పంతో గోకవరం గ్రామంలో కళాభారతి డాన్స్ కళాశాలను నిర్వహిస్తూ, నామమాత్రపు ఫీజులతో విద్యార్థులకు నేర్పిస్తున్నా మన్నారు. తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ఆ దిశగా ప్రోత్స హించాలన్నారు. గాయత్రి నృత్య కళానికేతన్ నిర్వాహకులతో కలిసి నడుస్తూ నాట్య కళలపై మక్కువ, ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితుల వల్ల డ్యాన్సులు నేర్చుకోలేకపోతున్నా పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. అనంతరం కళానికేతన్ ఆధ్వర్యంలో కంభాలకు పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు,బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్,దాసరి ధర్మరాజు,బత్తుల నానాజీ, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన ఇళ్లస్థలాల ప్రక్రియను వెంటనే చేపట్టాలి

**- సీపీఐ ప్రదర్శన, ధర్నా**
**- నెల రోజుల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం**
**- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇల్లు లేని పేదవారికి నగరాలు,పట్నాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల ,ఇస్తామని కేబినెట్ లో ప్రకటించి కమిటీ వేశారని కానీ అ ప్రక్రియ వేగవంత చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు. సోమవారము ఉదయం రాజమండ్రి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఇల్లు లేని పేదలు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అంతకముందు పేదలు ప్రదర్శన నిర్వహించారు అనంతరం సబ్ కలెక్టర్ కి 1550 అర్జీలు అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వం మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించి హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత వైఎస్ఆర్పిపి ప్రభుత్వ హయాంలో పేదలకు నగరాల్లో సెంటు స్థలం, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని,అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని చూపలేదు అన్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు,ఈ మొత్తం ఏమాత్రం నిర్మాణానికి సరిపోక ఇంటి నిర్మాణం పూర్తి చేయలేకపోయారు అర్జీదారులు, సిపిఐ ప్రభుత్వ సమయంలోనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేసిందన్నారు,గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు నగరాల్లో నగరాల్లో రెండు సెంట్లు స్థలం గ్రామాల్లో మూడు సెంట్లు తో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని ప్రకటించడం సానుకూలమైన ప్రకటన కూటమి ప్రభుత్వం ఆచరణలో స్థలాల కేటాయింపులు చేసి నేడు పెరిగిన సిమెంటు, ఇటుక, ఇనుము, కంకరు, తదితర సామాగ్రి ధరల దృష్టిలో ఉంచుకొని నిర్మాణ వ్యయాన్ని 5 లక్షలకు రూ/ పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఇళ్ల స్థలాల ఆందోళన ఉధృతం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, టౌన్ కార్యవర్గ సభ్యులు ఎస్ నౌరుజీ,పి లావణ్య,టి నాగేశ్వరరావు,కె శ్రీనివాస్,ఏ ఐ వై ఎఫ్ నగర కార్యదర్శి పి త్రిమూర్తులు, కొండపర్తి రామకృష్ణ, జట్ల సంఘము అధికారబాడి దేముడు బాబు, అప్పళ్ళ నాయుడు, వెంకటరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లనే యువకుడు దంతె ప్రసాద్ మృతి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామ సెంటర్ సమీపంలో చిన్న కొండేపూడి గ్రామానికి చెందిన దంతె ప్రసాద్ (25) రాజమహేంద్రవరం నుంచి ప్లంబింగ్ వర్క్ చేసి తిరిగి వస్తుండగా లారీ "ఢీ" కొనడంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో ఆ యువకుడు ఘటనా స్థలం లోనే మృతి చెందడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న మండల ఎస్ఐ రామ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లుగా తెలిపారు. వివరాల్లోకి వెళితే దంతె ప్రసాద్ ఐటిఐ చదువు కున్నా డని ఎంతో మంచితనంతో చలాకీగా ఉండేవాడని స్థానికులు తెలియజేస్తున్నారు. గ్రామంలో అందరికీ తనదైన శైలిలో ఉపకారం చేసేవాడని దాంతో చిన్నకొండేపూడి గ్రామంలో ప్రసాద్ హఠాన్ మరణంతో విషాదఛాయలు అలుము కున్నాయి. మృతుని కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు కలిగి ఉన్నారని మొదటి వారు చిట్టిబాబు, రెండవది క్రాంతి కుమార్, మూడవది ప్రసాద్ గా గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా రహదారి మార్గం గుండా వెళ్లే వాహనాలకు బొబ్బిల్లంక నుండి సీతానగరం వరకు సమీప ప్రాంత ప్రజలు ఇష్టారాజ్యంగా రహదారి మార్గంపైనే ఇసుక గుట్టలు, రాళ్లగుట్టలు, రహదారిపైనే పలు రకాల శుభ,అశుభ కార్యక్రమాలు నిర్వహించడం, ధాన్యరాశులను ఆరబెట్టడం వంటి వాటి వలన గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయని మండల ప్రజలు అంటున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా,మండల అధికారుల్లో కనీస చలనం లేకపోవడంపై మండల ప్రజల నుండి పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందరితో ఎంతో స్నేహశీలిగా ఉండే ఈ యువకుడు అధికారుల నిర్లక్ష్యం వలన రహదారిపై అడ్డంకులు ఉండడం వలన నిండు ప్రాణాన్ని బలిగొన్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు మరెవ్వరికీ ఇలాంటి కడుపుకోతను మిగిల్చకుండా రహదారి రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రహదారి భద్రతాచర్యలు చేపట్టాలని బాధితుని కుటుంబీకులు కోరుతున్నారు. జిల్లా అధికారులు,మండల అధికారులు తక్షణమే స్పందించి రహదారి మార్గంపై టెంట్లు వేసి ఎలాంటి శుభకార్యాలు జరిపినా, ధాన్యం రాశులను ఆరబోసినా, తమ నివాసాల ఏర్పాటుకై ఇసుక గుట్టలు,కంకర గుట్టలు వేసినా కఠినమైన చర్యలు చేపట్టేందుకు కోర్టు నుండి స్టే తీసుకురావాలని మండల ప్రజలు, రహదారి ప్రయాణికులు కోరుతున్నారు. అధిక లోడుతో ఇసుక లారీలు తిరగడం వలన వాహనం నుండి ఇసుక రహదారికి ఇరువైపులా జారి పడుతుండటంతో ద్విచక్ర వాహనదారుల బండి అదుపుతప్పి పడిపోవడంతో కాళ్ళు,చేతులు విరిగిన సందర్భాలు నేటికీ ఎదురవుతున్నాయని పలువురు అంటున్నారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం



రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన బోర్న గూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించారు. రాజవొమ్మంగి మండలం లోని బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్వర్యంలో జాతీయ నులు పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులు పురుగుల మాత్రలు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్త్ డిపార్ట్మెంట్ శేషరత్నం. రమ్య. నూకరత్నం. రాంబాబు పాల్గొన్నారు.



## రాజోలి మండలం లో దొడ్డి పంచాయతీలో
## ఫ్యామిలీ డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో డాక్టర్ 41 మందికి సేవలు

రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

అల్లూరిసీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంరాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయితీలో లొదొడ్డి పుడేదు పకవెల్లి లో డాక్టర్ జి నాగార్జున ఆధ్వర్యంలో 104 వాహనసేవలు అందించారు.అంగన్వాడీ పిల్లలకు,గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, గర్భిణీ స్త్రీలు ,మరియు లేవలేని స్థితిలో ఉన్న రోగులకు, సాధారణ వ్యాధులకు సంబంధించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తి స్థాయిలో మందులు పంపిణీ చేశామని వైద్యాధికారి తెలిపారు. ఈ రోజు కార్యక్రమంలో ,ఏఎన్ఎం లు వి వి లక్ష్మి,ఎంఎల్ హెచ్పి భవాని,ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,104 డీఈవో శ్రీనివాస్,పైలెట్ కనకరాజు పాల్గొన్నారు...



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# ముమ్మిడివరం న్యాయవాదిపై అక్రమ కేసు రద్దు చేయాలి

- న్యాయవాదిపై అక్రమకేసు బనాయించిన అధికారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలి..
- ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా)



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఒక సివిల్ కేసుకు సంబంధించిన వ్యవహారంలో ముమ్మిడివరం ఎస్ ఐ న్యాయవాదిపై అక్రమ కేసును బనాయించి వేధించటం తగదని ,న్యాయవాదిపై నమోదు చేసిన కేసులో బొండా సుబ్రహ్మణ్యం పేరును తొలగించాలని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అధ్యక్షులు ఎమ్ వి రాజారామ్,ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి వారిని కోరారు. పస్తుత అక్రమంగా బనాయించిన కేసు నెం: 59/2025, యు/ఎస్109 (1) రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ యాక్ట్ లో ముద్దాయిలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బొర్రా సత్య సోమేశ్వరరావు (ఏ-1) బొర్రా వెంకట కృష్ణా రావులు (ఏ-2) లకు సంబంధించి ముమ్మిడివరం న్యాయవాది బొండా సుబ్రహ్మణ్యం అనేక సివిల్ కేసుల్లో న్యాయవాదిగా కొనసాగుచున్నారు . వాది, ప్రతివాదుల మధ్య వివాదంలో స్థానిక ఎస్.ఐ.డి.జ్వాలాసాగర్ న్యాయవాది బొండా సుబ్రహ్మణ్యం పై అన్యాయంగా అక్రమ కేసులో ఏ-3గా చేర్చి న్యాయవాదిని మానసికంగా వేధించటం ,న్యాయవాద విధులకు ఆటంకం కాల్పించటం అధికార దుర్వినియోగ చర్యగా బావించాలి. సదరు సివిల్ దావాలకు సంబంధించి స్థానిక న్యాయస్థానంతో పాటుగా ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయవాది సుబ్రహ్మణ్యం పేరున ప్రస్తుతం అభియోగాలు మోపబడి అక్రమ కేసులో ముద్దాయిలుగా వున్న వారి తరుపున 2021 నుండి వాజ్యం విచారణలో వుంది. పోలీస్ విధులు న్యాయవాదుల ఆత్మస్థైర్యాన్ని నీరు గార్చే విధంగా ఉండరాదు . చట్ట పరమైన అధికారాలను సొంత ప్రయోజనాల కోసం న్యాయ వాదులపై అధికార దుర్వినియోగ చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని వారు హెచ్చిరించారు . తక్షణమే కోనసీమ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించి అధికార దుర్వినియోగంకు పాల్పడిన ఎస్ ఐ డి.జ్వాలాసాగర్ పై శాఖ పరమైన చర్యలకు ఆదేశించాలని,న్యాయవాది సుబ్రహ్మణ్యం పై అక్రమంగా నమోదు చేసిన కేసు నుండి న్యాయవాది పేరును తొలగించాలని జిల్లా ఎస్ పి వారిని కోరుతున్నాము. న్యాయవాదులపై కొన్ని ప్రాంతాల్లో ఈ విధంగా అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీస్ అధికారుల చర్యలపై ఉన్నత అధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టకపోతే పోలీస్,న్యాయవాదులు మధ్య సమన్వత లోపించే ప్రమాదం వుంది. చట్టాలను,న్యాయాలను కాపాడవాల్సిన ఎంతో ప్రతిష్టాత్మక మైన ఈ రెండు కీలక విభాగాలు నిజాయితీగా ఉండి నేరాలను నియంత్రించాల్సిన భాద్యత వుందని గుర్తించాలి . ఇప్పటికే న్యాయవాదుల రక్షణ, భద్రత లపై కేద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ,సుప్రీంకోర్టుకు ఒక ప్రత్యేక నివేదికను ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ తరుపున సమర్పించాము. కాలయాపన లేకుండా న్యాయవాది బోండా సుబ్రహ్మణ్యంపై నమోదు చేసిన అక్రమ కేసులో అతని పేరును తొలగించాలని,ఏపీ డి జి పి వారిని సైతం కలసి న్యాయవాదులపై బనాయిస్తున్న అక్రమ కేసుల పైన, న్యాయవాది సుబ్రహ్మణ్యం పై బనాయించిన కేసుపైన విచారణస్వామి వారు సూచన ప్రాయంగా తెలిపారు. తక్షణమే న్యాయవాదుల ప్రత్యేక భద్రతా చట్టం అమల్లోకి రావాలి.. అని న్యాయవాది సుబ్రహ్మణ్యం పై బనాయించిన అక్రమ కేసు నుండి పేరును తొలగించాలి అని ఒక ప్రకటనలో తెలిపారు.

# వాహనాలు అద్దె బకాయిలపై టాక్సీ యజమానులు కలెక్టరేట్ వద్ద ధర్నా

### రూ.కోటి 30 లక్షలు తక్షణం చెల్లించాలి
### జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: పోలవరం ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ అధికారులకు, ప్రభుత్వ కార్యాలయాల అవసరం కోసం అద్దె ప్రాతి పదికపై సేవలు అందిస్తున్న 115 కార్లకు నెలల తరబడి ఉన్న అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. టాక్సి, క్యాబ్ ల అద్దె బకాయిలను తక్షణం విడుదల చేయాలని వారంతా నినాదాలు చేశారు. ఒక కారుకి నెలకు 35 వేల రూపాయలు చెల్లించవలసి ఉందని, నీటిపారుదల శాఖ నిర్వాకం వల్ల తామంతా తీవ్రమైన అవస్థ లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు .2024 మార్చి నుండి డిసెంబర్ వరకు సుమారు నాలుగు కోట్ల రూపాయలు చెల్లించకపోవడం దారుణమని ఏపీ ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ముచ్చకర్ల సత్యనారాయణ మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ద్వారా పోలవరం ప్రాజెక్టు అధికారులు కార్యాలయాలకు రాజమండ్రి కేంద్రంగా ఏలూరు నుండి విశాఖపట్నం పరిధిలో 115 కారులు అద్దె ప్రాదికపై నడుపుతున్నట్లు తెలిపారు. పది మాసాలుగా అద్దె చెల్లించక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కార్లకు సంబంధించిన ఫైనాన్స్ వాయిదాలు చెల్లించ లేకపోవడంతో కార్లు సీజ్ చేస్తామని ఫైనాన్స్ వాళ్ళు ఒత్తిడి చేస్తున్నారని, దీనివల్ల తమ జీవనోపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా 35 కార్లకు ఒక కోటి 30 లక్షలు పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతికి వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు చెందిన చెందిన అసోసియేషన్ సభ్యులు కొల్లేపల్లి నరసింహరాజు, మందపాటి పద్మ కుమార్,విప్పర్తి దుర్గారావు,జుత్తిక నరసింహరాజు, ఎన్.నాగభూషణం, దామెర్ల మంగరాజు, దొమ్మేటి సోమశంకర్, పి.సత్యనారాయణ రాజు,పి.ప్రవీణ్, బొక్కం సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న 48 గంటలపాటు మన్యం బంద్ విజయవంతం చేయండి



రాజవొమ్మంగి విశ్వ వాయిస్ న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మన్యంలో ఆదివాసీలు మండిపడుతున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ నెల 11,12 తేదీలలో ఆదివాసి అఖిలపక్ష ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న 48 గంటల మన్యం బందును విజయవంతం చేసేందుకు గిరిజన యువతి యువకులు ప్రతి ఒక్కరూ ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక రాజవొమ్మంగి ప్రజా సంఘాల కార్యాలయంలో ఆదివారం ఆదివాసి గిరిజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథంలు 11,12 తేదీలలో రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం చేయాలంటూ బంద్ సందించిన పోస్టర్ను ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి సూరి బాబు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు గిరిజన హక్కులను కాలరాస్తూ వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని దీనిని వ్యతిరేకిస్తూ ఆదివాసి అఖిలపక్ష ప్రజా సంఘాలు ఈనెల ఫిబ్రవరి 11,12 తేదీల్లో నిర్వహిస్తున్న 48 గంటల. ఈ మన్యం బందును విజయవంతం చేసి ఏజెన్సీలో 1/70 చట్టం పరిరక్షణకై ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చట్ట సవరణపై ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు.

ఈ వాక్యాలను వ్యతిరేకిస్తూ తలపెట్టిన మన్యం బందును విజయవంతం చేసి ఈ కూటమి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేందుకు ఆదివాసి ప్రజా సంఘాలన్నీ ఏకం కావాలని అన్ని వర్గాల, ప్రాంత ప్రజలు బందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం సభ్యులు నాగరాజు, లవ రాజు, లక్ష్మణ్ రెడ్డి ,శ్రీను వాసు తదితరులు పాల్గొన

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మన్యంలో పల్లెనిద్ర కార్యక్రమం

## జడ్డంగి ఎస్సై చిన్నబాబు పల్లెనిద్ర



రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంరాజవొమ్మంగి మండలం లోతట్టు గిరిజన ప్రాంతమైన వాతంగి గ్రామంలో పోలీసులు శనివారం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జడ్డంగి ఎస్ ఐ చినబాబు పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా వాతంగి గ్రామస్తులతో సమావేశమయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ నేరాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని పిల్లలను చక్కగా చదివిస్తే మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. గంజాయి పండించినా , గంజాయి తరలించడం వంటి అక్రమాలకు పాల్పడితే వారి జీవితాలు పాడవుతాయని ఎస్సై అన్నారు. అనంతరం వాతంగి గ్రామంలో ప్రజలతో కొద్దిసేపు స్నేహభావంతో ముచ్చటించి యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

# జెడ్.పి. హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల నివారణా కార్యక్రమం




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతా నగరం మండలం లో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ఏ వి కె చైతన్య మరియు డా.ఈ. యేసు రాణి, మండల విద్యాధికారి స్వామి నాయక్ ఆధ్వర్యంలో జెడ్.పి. హైస్కూల్ లోజాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు సీతానగరం మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్స్,కాలేజీలు , అంగన్వాడీ కేంద్రాలలో 1సం. నుండి 19 సం.రాలున్న 12519 మంది పిల్లలకు గాను 12258 మంది పిల్లలకు(98%) నులిపురుగుల నివారణా కోసం అల్బెండజోల్ మాత్రలు వేయడం జ రిగిందని ఈ రోజు బడికి రాని పిల్లలకు 17.2.2025 న జరిగే "మాపమ్ రౌండ్"లో వారికి కూడా ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు.ఎం.శ్యామలాదేవి ఎం పి హెచ్ ఈ ఓ వై.ఎస్.రాయుడు,పి హెచ్ ఎన్ ఆది లక్ష్మి, ఎం.పి.హెచ్.ఎస్ కె. సుధాకర్,ఎ ఎన్ ఏం లు జి.దైవకృప, రమణ,ఎం ఎల్ హెచ్ పి స్పందన, హెల్త్ అసిస్టెంట్ వెంకటరావు,ఆశా కార్యకర్తలు లలిత,రవళి,సావిత్రి, శర్మిల పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ టీం




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో వంగలపూడి ఇసుక ర్యాంపు నుండి ఎటువంటి అనుమతుల పత్రాలు లేకుండా అధిక లోడుతో తరలిస్తున్న ఇసుక లారీని డిస్టిక్ లెవెల్ సేండ్ టాస్క్ ఫోర్స్ టీం ఏపీ 39 డబ్ల్యూసి 2526 నెంబర్ గల లారీని అదుపులోకి తీసుకొని మండల కేంద్ర పోలీస్ స్టేషన్ కి అప్పగించడం జరిగింది. స్థానిక ఎస్సై రామ్ కుమార్ తెలియజేస్తూ అనధికారంగా తరలిస్తున్న ఇసుక లారీకి మైన్స్ అధికారులు తగిన ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు అనుమతులు లేకుండా లారీల ద్వారా ఇసుకను తరలించడం చట్టరీత్యా నేరమని అన్నారు.

# నెల రోజుల్లో అన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలు నియమిస్తాం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని కమిటీలను నియమిస్తామని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ టీ.కే.విశ్వేశ్వర రెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. బూత్, డివిజన్, మండల, టౌన్, సిటీ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ మేరకు శనివారం పీ.సీ.సీ. అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డితో చర్చించినట్లు ఆయన చెప్పారు. చర్చల్లో భాగంగానే సంఘటిత, అసంఘటిత కార్మిక (కేకేసీ) జిల్లా ఇన్చార్జిగా రాజమండ్రికి చెందిన దొంతుమళ్ళ రామ్ కుమార్ ను నియమించామని చెప్పారు. రామ్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామ్ కుమార్ క్వారీ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షునిగా కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఇకపై ఐఎన్.టీ.యుసీ ఉండదని, ఆ స్థానే కే.కే.సీ. నూతన కార్మిక సంఘం ఉంటుందని స్పష్టం చేశారు. రూ 100 కట్టి పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ 470/- విలువ చేసే ఉచిత బీమా సౌకర్యాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని, కార్మిక శ్రేణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే 470 మందికి పోస్టల్ గ్రూప్ ఇన్సురెన్స్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు మోత శారద, వడయార్, శ్రీనివాస్ వడయార్, పట్నాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, బర్రే సుబ్రహ్మణ్యం, నల్ల వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్ షర్మిలరెడ్డితో టి.కే విశ్వేశ్వరరెడ్డి భేటీ



రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్, శనివారం తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ పార్టీ పూర్తి వివిధ అనుభంద విభాగాల నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఆంధ్రారత్న భవన్ విజయవాడ పీసీసీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిలరెడ్డితో చర్చించిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.కే విశ్వేశ్వర రెడ్డి,తూర్పుగోదావరి జిల్లా డీసీసీ ఇంచార్జ్ శివాజీ భేటీ అయ్యారు.

# కోరుకొండ నరసన్నకు వెండి సామగ్రి బహుకరణ



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:

కోరుకొండ స్వయంభు శ్రీలక్ష్మి నరసింహ స్వామికి సుమారు 594 గ్రాముల వెండి పూజాసామాగ్రిని రౌతు అఖిల విజయబాబు దంపతులు అందజేశారు. ఆదివారం గోకవరం గ్రామానికి చెందిన రౌతు అఖిల విజయబాబు దంపతులు 594 గ్రాముల వెండి పూజ సామగ్రిని ఆలయఅర్చకులు అన్నవరం దేవస్థానం అధికారులకు అందజేశారు. ఈ వెండి పూజా సామాగ్రిని ప్రతిరోజు కొండపైన స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి సేవలో వినియోగించాలని కోరారు. కోరుకొండ గ్రామానికి చెందిన పెదపాటి ధర్మరాజు కొండపైన ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి 150 గ్రాముల వెండి కవచాన్ని కానుకగా అందజేశారు. ఈ కవచమును ప్రతి రోజు స్వామి వారికి అలంకరించవలసిందిగా కోరారు. బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామానికి చెందిన బొండాడ లక్ష్మణరావు 89 గ్రాముల పూజా సామాగ్రిని కానుకగా స్వామివారి దేవస్థానం సిబ్బందికి అందజేశారు. దాతల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలు సమర్పించిన వెండి పూజా సామాగ్రిని భక్తుల కోరిక మేరకు నిత్య కైంకర్యములో వినియోగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అన్నవరం దేవ స్థానం సిబ్బంది, కోరుకొండ దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెనయ్ ఎఫ్రా సంస్థ వార్షిక సమావేశం




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

బెనయ్ ఎఫ్రా సంస్థ వార్షిక సమావేశాన్ని ఈనెల మంగళవారం 11న తేదీన మోరంపూడిలో ఉన్న బిఆర్కె గార్డెన్స్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు రబ్బీ యోహాషువా వెల్లడించారు. దిరాజమండ్రి ప్రెస్క్లబ్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హీబ్రూ బైబిల్ కాంటెస్ట్, ఇస్రాయేల్ సంప్రదాయం ప్రకారం బెనయ్ ఎఫ్రా అధ్యక్షుని వివాహం,ఇస్రాయేలు మార్గ దర్శకత్వంలో నైతిక విలువలను స్వీకరించే కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గత 30 సంవత్సరాలుగా సంస్థ పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని, రాబోయే రోజుల్లో చేపట్టే కార్యక్రమాల వివరణలు కూడా ఇస్తారన్నారు. ఇస్రాయేలు, భారత దేశం మధ్య సత్సంబంధాలు నెలలకొల్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. సమావేశంలో ప్రోగ్రామ్ డైరెక్టర్ కె.షమ్మేల్, సెక్రటరీ కె.యెహోషువా, కె.మోషే, ఎఆర్ అల్రాహెూమ్ పాల్గొన్నారు.

# ఔషధ, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించొచ్చు




మన స్టాక్ మార్కెట్లలో 'అధిక స్థాయుల వద్ద విక్రయాల ఒత్తిడి' ఏర్పడుతున్నందున.. ఈ వారమూ ప్రతికూలతలు కనిపించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కార్పొరేట్ సంస్థల ఆర్థిక ఫలితాలు కీలకంగా మారినందున, ఎంపిక చేసిన షేర్లు దిశానిర్దేశం చేయొచ్చని చెబుతున్నారు. నిఫ్టీ-50 సూచీ 23,700 పాయింట్లను అధిగమించే వరకు, ఒక శ్రేణికి లోబడే సూచీల కదలికలు ఉండొచ్చన్నది సాంకేతిక విశ్లేషకుల అంచనా. ఈనెల తొలి వారంలోనే విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు రూ.7300 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు. జనవరిలో చూస్తే ఈ మొత్తం రూ.78,027 కోట్లుగా ఉంది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడం.. పరోక్షంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పటిష్ఠానికి దోహదపడే అంశంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇది మార్కెట్ సెంటిమెంటును బలోపేతం చేయొచ్చు. అయితే అమెరికా మార్కెట్ల పనితీరు, ఇతర దేశాల ఉత్పత్తులపై టారిఫ్ విధింపు వంటి అంశాల్లో అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలు ప్రభావం చూపుతాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి కదలికలు, ముడి చమురు ధరలు, విదేశీ మదుపర్ల ధోరణిని గమనించాలి. అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్, ఐషర్ మోటార్స్ ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే టెలికాం షేర్లు స్థిరీకరణకు గురికావొచ్చు. బలమైన మూలాల కారణంగా దీర్ఘకాలంలో మెరుగ్గా రాణించొచ్చు. ఈ రంగంలో పెద్దగా పోటీ లేనందున, ఉన్న కంపెనీలు టారిఫ్‌లను క్రమం తప్పకుండా పెంచే వీలుంది. బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపుల కారణంగా వినియోగం పెరుగుతుందనే అంచనాలతో ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించే అవకాశం ఉంది. పరపతి విధాన నిర్ణయాల వల్ల గృహ రుణ కిస్తీల భారమూ తగ్గనుంది. యంత్రపరికరాల షేర్లు దిద్దుబాటుకు గురికావొచ్చు. ఆర్‌బీఐ రేట్ల కోత కారణంగా ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ కంపెనీలు ప్రయోజనం పొందొచ్చు. వాహన కంపెనీల షేర్లు ఒక శ్రేణిలో కదలాడొచ్చు. ఆర్‌బీఐ రేట్ల కోత నిర్ణయం ఈ రంగానికి సానుకూలమే. ఐషర్ మోటార్స్ (ఈనెల 10), అశోక్ లేలాండ్ (12న) ఫలితాలు వెలువడనున్నాయి. బస్తాకు రూ.5-6 మేర ధరల పెంపు నిర్ణయం సిమెంటు షేర్లపై స్వల్పకాలంలో ప్రభావం చూపొచ్చు. చమురు మార్కెటింగ్ కంపెనీలు స్వల్పకాలంలో ప్రతికూలంగా చలించొచ్చు. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగేందుకు అవకాశం ఉండడం, రూపాయి క్షీణత ఇందుకు నేపథ్యం. బ్యాంకు షేర్లకు అధిక స్థాయుల వద్ద విక్రయాల ఒత్తిడి ఏర్పడొచ్చు.బ్యాంక్ నిఫ్టీకి 49,650 వద్ద తక్షణ మద్దతు, 50,600 వద్ద నిరోధం లభించే అవకాశం ఉంది. లోహ రంగ షేర్లు ఒక శ్రేణికి లోబడి ట్రేడవవచ్చు. సోమవారం వెలువడే నొవెలిస్ ఫలితాలు ఈ రంగ షేర్లకు దిశానిర్దేశం చేయొచ్చు. ఔషధ షేర్లలో రికవరీ కొనసాగొచ్చు. బలమైన ఫలితాల వల్ల సెంటిమెంటు రాణించే వీలుంది. ఈ వారం న్యాలాండ్ (10న), లుపిన్ (11), నాట్కో ఫార్మా (12), సువెన్ ఫార్మా(12) ఫలితాలు వెలువడనున్నాయి. దేశీయంగా ప్రభావం చూపే వార్తలు లేనందున ఐటీ కంపెనీల షేర్లు స్తబ్దుగా చలించొచ్చు. అమెరికా విధాన నిర్ణయాలపై మదుపర్లు దృష్టి సారించొచ్చు.

# రీఛార్జ్‌పై టీవీ ఛానెల్‌లు ఉచితం




ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సేవల ప్రొవైడర్ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అనేక సరసమైన రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తూ, ప్రైవేట్ టెలికాం సంస్థలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో ఎయిర్‌టెల్, జియో వంటి ప్రైవేట్ సంస్థలు జూలై 2024లో రీఛార్జ్ ధరలను పెంచినప్పటి నుంచి.. బీఎస్ఎన్ఎల్ పాత ధరలతో వినియోగదారులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో ఎప్పటికప్పుడూ తక్కువ ఖర్చుతో కూడిన ప్లాన్‌లను అదిస్తోంది. దీంతో అనేక మంది వినియోగదారులు ఈ నెట్‌వర్క్ వైపు మొగ్గుచూపుతున్నారు. తక్కువ ధరల రీఛార్జ్ ప్లాన్‌లతో పాటు బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు వినియోగదారులకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఈ కంపెనీ కొంతకాలం క్రితం BiTV సేవలను ప్రారంభించింది. ఇది వినియోగదారులకు 450ం టీవీ ఛానెల్‌లను ఉచితంగా వీక్షించడానికి అవకాశం కల్పిస్తుంది. బీఎస్ఎన్ఎల్ ఈ సేవలను తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌లలో చేర్చింది. అంటే మీరు మొబైల్ రీఛార్జ్ చేసినప్పుడు, టీవీ ఛానెల్‌లకు కూడా ఉచిత పొందుతారు. ఇది ఇంటర్ నెట్ వాడకంతోపాటు టీవీ ఛానెల్‌లను చూసేవారికి బెస్ట్ అని చెప్పవచ్చు. దీంతో DTH రీఛార్జ్‌ల కోసం డబ్బు ఖర్చు చేస్తున్న మిలియన్ల మంది వినియోగదారులకు ఇది గేమ్ ఛేంజర్‌గా మారనుంది. ఈ బీఎస్ఎన్ఎల్ ఆఫర్ ద్వారా వినియోగ దారులు అదనంగా ఏం చెల్లించకుండా ఫ్రీగా వినోదాన్ని ఆస్వాదించవచ్చు. బీఎస్ఎన్ఎల్ BiTV సేవలు డైరెక్ట్-టు-మొబైల్ TV ద్వారా ఉపయోగించుకోవచ్చు. ఇది వినియోగదారులకు 450 కంటే ఎక్కువ టీవీ ఛానెల్‌లను (వార్తలు, వినోదం, క్రీడలు) చూడటానికి వీలు కల్పిస్తుంది. ఈ సేవల ద్వారా విని యోగదారులు వెబ్ సిరీస్‌లు, చలనచిత్రాలను కూడా ఆస్వాదించ వచ్చు. అదనపు ఛార్జీలు లేకుండా వినియోగదారులకు ఉచిత యాక్సెస్ అందిస్తున్నారు. ట్రయల్ దశలో బీఎస్ఎన్ఎల్ దాదాపు 300 ఉచిత టీవీ ఛానెల్‌లను అందించింది. కానీ ఇప్పుడు అది 450 ఛానెల్‌లకు విస్తరించింది. ఉచిత టీవీ యాక్సెస్‌తో బీఎస్ఎన్ఎల్ మరింత మంది వినియోగదారులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇతర పోటీదారులతో పోల్చుకుంటే ఈ ప్లాన్ బెస్ట్ అని చెప్పవచ్చు. ప్రైవేట్ టెలికాంలకు పోటీగా బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే దాదాపు దేశవ్యాప్తంగా 4G సేవలను పూర్తి చేసేందుకు కృషి చేస్తోంది. దీంతోపాటు 5జీ సేవలను కూడా అందించేందుకు ప్రయత్ని స్తోంది. ఈ క్రమంలో ఎయిర్‌టెల్, జియో Vi వంటి సంస్థలకు సమానంగా బీఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్‌ను చురుకుగా విస్తరిం చేందుకు టీసీఎస్‌తో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ నిర్ణయం ద్వారా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరింత కనెక్టివిటీ, హై స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనుకుంటోంది.

# 2047 నాటికి ఫార్మా ఎగుమతులు రూ.30 లక్షల కోట్లు

భారత ఫార్మా ఎగుమతులు 2047 నాటికి 35,000 కోట్ల డాలర్లకు (రూ.30.10 లక్షల కోట్లు) చేరుతాయని అంచనా. అంటే ప్రస్తుత విలువతో పోల్చితే 10 రెట్లు అధికం. అలాగే ప్రస్తుతం ఫార్మా ఎగుమతుల్లో ప్రపంచ స్థాయిలో భారత్ 11వ స్థానంలో ఉండగా అప్పటికి టాప్ 5లోకి చేరుతుందని ఫార్మెక్సిల్, భారత ఫార్మా సంస్థలతో కలిసి బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన తాజా నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న పరిమాణం ఆధారిత వైఖరి నుంచి విలువ ఆధారిత వ్యూహం అనుసరించడం ద్వారానే భారత్ ఈ ఘనత సాధిస్తుందని కూడా పేర్కొంది. భారత్ ప్రస్తుతం జెనరిక్ ఔషధాల సరఫరాలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. 2023లో ఫార్మా ఎగుమతులు 2,700 కోట్ల డాలర్ల (రూ.2.32 లక్షల కోట్లు) స్థాయిలో ఉండగా 2030 నాటికి 6,500 కోట్ల డాలర్లకు (రూ.5.59 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. రాబోయే కాలంలో స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, ఇన్నోవేటివ్ ఫార్మా ఉత్పత్తులపై దృష్టి సారించటం ద్వారా విలువ మరింతగా పెరుగుతుందని ఆ నివేదికలో తెలిపారు. భారత ఫార్మా సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగంలోకి తేవాలంటే విధానపరమైన మద్దతు అవసరమని ఇండియన్ డ్రగ్స్ మాన్యుఫాక్యరర్స్ సమాఖ్య (ఐడీఎంఏ) జాతీయ అధ్యక్షుడు విరంచి షా అన్నారు. ప్రధానంగా ఎగుమతులకు నాన్ టారిఫ్ అవరోధాలను తొలగించి విభిన్న దేశాలకు విభిన్న ఎగుమతి వ్యూహాలు అనుసరించాలని సూచించారు. 40 కొత్త కెమికల్, బయోలాజికల్ ఎంటిటీలు అభివృద్ధి దశలో ఉన్న నేపథ్యంలో ఇన్నోవేషన్ విభాగంలో భారత ఎగుమతులు 2047 నాటికి 1,300-1,500 కోట్ల డాలర్లకు (రూ.11.18 -12.90 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. కాగా స్పెషాలిటీ జెనరిక్స్, బయో సిమిలర్స్, వ్యాక్సిన్లు, అడ్వాన్స్‌డ్ థెరపీల్లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడం ద్వారా 2047 నాటికి అంచనా వేస్తున్న ఎగుమతుల స్థాయికి చేరగలుగుతామని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రాజా భాను అన్నారు. విలువ ఆధారిత వ్యూహంలో దృష్టి సారించాల్సిన మూడు అంశాలను ఆ నివేదికలో గుర్తించారు. యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రిడియెంట్స్ (ఏపీఐ) ఎగుమతులు పెంచుకోవడం ఒకటి. ప్రస్తుతం ఏపీఐ ఎగుమతుల పరిమాణం 500 కోట్ల డాలర్లుండగా (రూ.43,000 కోట్లు).. 2047 నాటికి 8,000 -9,000 కోట్ల డాలర్లకు (రూ.6.88-7.74 లక్షల కోట్లు) చేరవచ్చని అంచనా. మొత్తం ఔట్‌సోర్సింగ్ ఏపీఐ మార్కెట్లో 35% వాటాతో చైనా అగ్రగామిగా ఉంది. ప్రపంచ సరఫరా వ్యవస్థను విస్తరించుకోవడం ద్వారా భారత్ కూడా తన మార్కెట్ ను పెంచుకోవచ్చు. ఈ కోణంలో చూస్తే అమెరికా రూపొందించిన బయోసెక్యూర్ చట్టం భారత్‌కు మంచి అవకాశమని ఆ నివేదికలో తెలిపారు. ఏపీఐ మార్కెట్లో గట్టి పట్టు సాధించాలంటే బల్క్ డ్రగ్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టడం, ముడిసరుకులో స్వయం సమృద్ధి సాధించడం అవసరమని పేర్కొన్నారు. భారత బయో సిమిలర్ ఎగుమతులు ప్రస్తుతం 80 కోట్ల డాలర్లుండగా (రూ.6,880 కోట్లు).. 2047 నాటికి 3000-4000 కోట్ల డాలర్లకు (రూ.2.58-3.44 లక్షల కోట్లు) చేరగలవని అంచనా. పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాల్లో పెట్టుబడులు పెట్టడం, అమెరికా వంటి మార్కెట్లలో నిబంధనల సరళీకరణ, సామర్థ్యాల విస్తరణ బయో సిమిలర్ విభాగంలో భారత్ స్థానాన్ని పటిష్ఠం చేస్తాయంటున్నారు. ప్రస్తుతం మొత్తం ఫార్మా ఎగుమతుల్లో 70 శాతం వాటా జెనరిక్ ఫార్ములేషన్లదే. వీటి ప్రస్తుత విలువ 1,900 కోట్ల డాలర్లుండగా (రూ.1.63 లక్షల కోట్లు).. 2047 నాటికి 18,000-19,000 కోట్ల డాలర్లకు (రూ.15.48-16.34 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా. ఇందుకోసం భారత్ సాధారణ జెనరిక్స్ నుంచి అధిక మార్జిన్లుండే స్పెషాలిటీ జెనరిక్స్ వైపు దృష్టి కేంద్రీకరించాలి.



## తగ్గిన పసిడి అక్రమ రవాణా



పసిడిపై దిగుమతి సుంకాన్ని గత ఏడాది జులైలో ప్రభుత్వం తగ్గిం చాక, దేశంలోకి అక్రమ రవాణా (స్మగ్లింగ్) గణనీయంగా తగ్గిందని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు. తాజా గణాంకాల ప్రకారం.. ప్రస్తు త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో వివిధ విమానాశ్రయాల్లో రూ.544 కోట్ల విలువైన 847 కిలోగ్రాముల బంగారాన్ని కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. గత జులైలో ప్రభుత్వం పసిడిపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించింది. అనంతరం పసిడి అక్రమ రవాణా భారీగా తగ్గిందని అగర్వాల్ తెలి పారు. సుంకం తగ్గాక, ఇప్పటివరకు విమానాశ్రయాల్లో ఎంత బంగారం పట్టుబడిందో ఆయన వెల్లడించలేదు. పసిడి అక్రమ రవాణాను నిరోధించేందుకు అంతర్జాతీయ విమానాశ్రయాల్లో, దేశ సరిహద్దులు, వాణిజ్య సరకు రవాణా మార్గాలపై అధికార వర్గాలు దృష్టి పెట్టాయని అగర్వాల్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో డీఆర్ఐ అధికారులు 1,319 కేజీల బంగారాన్ని సీజ్ చేశారు. ఇందులో ఎక్కువ భాగం బంగ్లాదేశ్, మయన్మార్ నుంచే వ చ్చింది. 2023-24లో కస్టమ్స్ అధికారులు సహా సీబీఐసీ సీజ్ చేసిన 4,869.6 కేజీల బంగారంలో ఇది భాగం. ఇందులో ప్రమేయం ఉన్న 1,922 మందిని అరెస్ట్ చేశారు.

## బంగారం ధర ఇంకేంత పెరుగుతుంది ?
# సామాన్యులు కొనడానికి రైట్ టైం ఎప్పుడు.. ?



అంతర్జాతీయంగా బంగారం వినియోగంలో మన దేశం రెండవ స్థానంలో ఉంది. కానీ మన దేశంలో పెద్ద ఎత్తున బంగారం ఉత్పత్తి లేదు. అందువల్ల భారతదేశ పసిడి డిమాండ్‌లో ఎక్కువ భాగం దిగుమతుల ద్వారా అవుతుంది. బంగారం ధర ప్రస్తుతం దేశంలోనే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో కొత్త రికార్డుకు చేరుకుంది. గత వారం నాటికి ఔన్స్ బంగారం ధర %వి%2,882 డాలర్లు. లండన్ స్పాట్ మార్కెట్లో ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు 9 శాతం పెరిగాయి. ఈ కాలంలో మన దేశంలో కూడా ధరలు 10 శాతానికి పైగా పెరిగాయి. సాధారణంగా యుద్ధ ఉద్రిక్తతలు, పెరిగిన డిమాండ్, రూపాయి విలువ తగ్గడం వంటి కారణాల వల్ల బంగారం ధర పెరగవచ్చు. ప్రస్తుతం బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం అమెరికా కొత్త అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు భారీగా విధించారు. చైనా వస్తువులపై 10 శాతం, కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులపై సంతకం కూడా చేశారు. అయితే ట్రంప్ చర్య పెద్ద సుంకాల యుద్ధానికి దారితీస్తుందని అలాగే ప్రపంచ ఆర్థిక వృద్ధిపై ప్రభావం ఉంటుందనే భయాలు ఉన్నాయి.డోనాల్డ్ ట్రంప్ చర్య వల్ల రూపాయితో సహా ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ విలువ పెరిగింది. పెట్టుబడిదారులు స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా సురక్షితమైన పెట్టుబడులుగా భావించే బంగారం ఇంకా వెండి వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ కారణాల వల్ల కూడా అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర బాగా పెరిగింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తగ్గితే, బంగారం దిగుమతి చేసుకునే ఖర్చు పెరుగుతుంది. ఈ పెరిగిన ధరలు కస్టమర్ల పైకి బదిలీ అవుతుంది, దింతో దేశీయంగా బంగారం ధర పెరుగుదలకు దారితీస్తుంది. గత వారం అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.64కి పడిపోయింది. గత 5 సంవత్సరాలలో రూపాయి విలువ 24 శాతానికి పైగా క్షీణించింది. అలాగే మన దేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైనందున బంగారానికి డిమాండ్ పెరిగింది. దింతో బంగారం ధర రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర అస్థిరంగా ఉన్నప్పటికీ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్న సంకేతాలు ఇంకా ఆర్థిక వృద్ధిని పెంచడానికి వివిధ ప్రభుత్వాలు తీసుకున్న చర్యల కారణంగా బంగారం ధర క్రమంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అమర రాజా లాభంలో 11 శాతం వృద్ధి




అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ.. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక లాభంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.3,272.47 కోట్ల ఆదాయంపై రూ.298.37 కోట్ల నికర లాభాన్ని ప్రకటిం ... త్రైమాసికం (రూ.267.89 కోట్లు)తో పోల్చితే లాభం 11 శాతం వృద్ధి చెందింది. కాగా డిసెం బరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను రూ.9,786.25 కోట్ల ఆదాయంపై రూ.783.10 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన అమర రాజా ఎనర్జీ డిసెంబరు త్రైమాసికంలో రూ.3,164.02 కోట్ల ఆదాయంపై రూ.311.83 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

# మెగ్ పిక్ అదిరిందిగా..!



మెగా హీరోలంతా కూడా ఒకచోట కంపిస్తే ఆ కిక్ వేరేలా ఉంటుంది. ముఖ్యంగా వారి వర్క్ అవుట్స్ టైం లో అలా ముగ్గురు సరదాగా కనిపిస్తే ఫ్యాన్స్ కి పండగే. వాళ్ల మధ్య సరదా సంభాషణలు ఏంటన్నది బయటకు తెలియకపోయినా మెగా హీరోలు అలా కలిశారంటే మెగా ఫ్యాన్స్ కి సూపర్ జోష్ వస్తుంది. లేటెస్ట్ గా అలాంటి జోష్ ఫుల్ మూమెంట్స్ ని అభిమానులతో పంచుకున్నారు. మెగా హీరోలైన రామ్ చరణ్, సాయి తేజ్, వరుణ్ తేజ్ ముగ్గురు అలా క్యాజువల్ గా జిమ్ లో ఫోటో దిగారు. మెగా హీరోలు ముగ్గురితో పాటు ఫిట్ నెస్ ట్రైనర్ రాకేష్ ఆర్ ఉదియార్ కూడా ఉన్నాడు. చరణ్, వరుణ్ తో పాటు సాయి తేజ్ ఉన్న ఫోటోని తేజ్ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మాకు రెస్ట్ తీసుకోము.. మేము రీ లోడ్ అవుతాం అని కామెంట్ పెట్టాడు. ఈ ఫోటో చూసిన మెగా ఫ్యాన్స్ అయితే సూపర్ అనేస్తున్నారు. ఇక చరణ్ రీసెంట్ గా గేమ్ ఛేంజర్ తో ప్రేక్షకుల ముందుకు రాగా ప్రస్తుతం బుచ్చి బాబు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఇక తేజ్ సంబరాల ఏటి గట్టు సినిమాతో రాబోతుండగా వరుణ్ తేజ్ తన కొత్త సినిమా మేర్లపాక గాంధితో లాక్ చేసుకున్నాడు. సినిమా ఫలితాలు ఎలా ఉన్నా మా ప్రయత్నాలు మాత్రం మేము చేస్తుంటాం అనేలా వారు కష్టపడుతున్నారు. ఏది ఏమైన సండే రోజు ఈ మెగా హీరోల మెగా పిక్ ఫ్యాన్స్ కి బాగా నచ్చేసింది. ఈ ఫోటో చూసిన మెగా ఫ్యాన్స్ ముగ్గురు కలిసి ఒక మల్టీస్టారర్ చేసేయొచ్చు కదా అని అనేస్తున్నారు. సరైన కథ పడితే ఈ ముగ్గురు కలిసి నటించడానికి రెడీ అనేస్తారు. ఐతే చరణ్ డేట్స్ దొరకడం కష్టం కాబట్టి కనీసం తేజ్, వరుణ్ అయినా కలిసి మల్టీస్టారర్ చేస్తే చూడాలని ఉందని మెగా ఫ్యాన్స్ కోరుతున్నారు. ఐతే వాళ్లిద్దరు కూడా ఒక మెగా మాస్ ఎంటర్టైనర్ తో వస్తే మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. సాయి తేజ్, వరుణ్ తేజ్ కూడా వారిని మెప్పించే కథ వస్తే మల్టీస్టారర్ చేయడానికి నో చెప్పే ఛాన్స్ లేదు.

## విజయ్ సినిమాలో మరో హీరోయిన్



హెచ్. వినోద్ దర్శకత్వంలో దళపతి విజయ్ చివరి సినిమాగా జన నాయగన్ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరు గుతుంది. విజయ్ రాజకీయాల్లోకి వెళ్లే ముందు చేస్తున్న ఆఖరి సినిమా కావడంతో జన నాయ గన్ పైన అందరికీ మంచి అంచనాలతో పాటూ సినిమాపై భారీ క్రేజ్ ఉంది. బుట్ట బొమ్మ పూజా హెగ్డే ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నట్టు మేకర్స్ రీసెంట్ గా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాలో విజయ్ తో మరో హీరోయిన్ కూడా స్క్రీన్ షేర్ చేసుకోబోతుందని నెట్టింట వార్తలు వినిపిస్తున్నాయి. ఓ కీలక పాత్ర కోసం మరో హీరోయిన్ ను తీసుకోవాలని మేకర్స్ డిసైడ్ అయినట్టు తెలుస్తోంది. ఆ హీరోయిన్ మరెవరో కాదు శృతి హాసన్. ఈ వార్తల్లో నిజమెంతన్నది తెలియదు కానీ నిజమైతే మాత్రం శృతి మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందనే చెప్పొచ్చు. వీరిద్దరూ కలిసి 2015లో పులి సినిమా చేశారు. విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఆ సినిమాలో శృతి హాసన్ ఆయనకు భార్యగా నటించింది. కానీ పులి అప్పట్లో డిజాస్టర్ గా నిలిచింది. ఇప్పుడు మళ్లీ పదేళ్ల తర్వాత దళపతి విజయ్ తో కలిసి శృతి నటించబోతుంది. రెండోసారి విజయ్ తో కలిసి నటిస్తున్న ఈ సినిమా అయినా హిట్ గా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. పులి టైమ్ లో శృతి హాసన్ డిజాస్టర్లలో ఉన్న మాట నిజమే కానీ ఇప్పుడు మాత్రం అమ్మడు సినిమా చేసిందంటే అది హిట్ అవుతుంది. ఇదిలా ఉంటే విజయ్ ఈ సినిమాకు ముందు చివరిగా ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ ద్విపాత్రాభినయం చేశాడు. ఇక జన నాయగన్ సినిమా విషయానికొస్తే ఈ సినిమా రాజకీయ ప్రధానాంశంగా తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాబీ డియోల్, ప్రియమణి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# సల్మాన్ ఖాన్ నటవారసుడి పరిచయం?



అయితే సల్మాన్ ఖాన్ అనూహ్యంగా తన వారసుడిని తెరపైకి తేబోతున్నాడనేది తాజా వార్త. అతడికి అనూహ్యంగా కొడుకు ఎక్కడి నుంచి వచ్చాడు? అనే సందేహం అందరికీ ఉండొచ్చు. కానీ అతడికి వారసుడు ఉన్నాడు. తనకు పుట్టిన కొడుకు కాదు కానీ, తన సోదరుడు ఆర్బాజ్ ఖాన్ కుమారుడిని అతడు తన వారసుడిగా చూస్తున్నాడు. అతడిని ఇప్పటికే ప్రమోట్ చేయబోతున్నాడు. తన తమ్ముడు ఆర్బాజ్ ఖాన్ – మలైకా అరోరా దంపతులు జన్మించిన కొడుకునే సల్మాన్ వారసుడు అనుకుంటున్నాడు. నిజానికి తన సోదరుడి నుంచి విడిపోయిన మలైకా చేసిన పనికి తీవ్రంగా నిరాశపడిన సల్మాన్.. ఇప్పుడు దానిని పట్టించుకోకుండా తన సోదరుడు ఆర్బాజ్ ఖాన్ కొడుకు అర్హాన్ కి పూర్తి మద్ధతునిస్తున్నారు. ఆర్హాన్ ని వెండితెరకు పరిచయం చేసే బాధ్యతను అతడు తీసుకోబోతున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. అర్హాన్ లాంచ్ ఘనంగా ఉంటుంది..దానికి ఇంకెంతో సమయం లేదు. ఇకపోతే మలైకా తండ్రి ఆకస్మికంగా మృతి చెందినప్పుడు సల్మాన్ ఖాన్-ఆర్బాజ్ ఖాన్ సోదరులు ఆమెకు అండగా నిలిచిన సంగతి తెలిసిందే. తాజా పాడ్ కాస్ట్ లో సల్మాన్ తన వారసుడు అర్హాన్ ని తీవ్రంగా తిట్టాడు. దానికి కారణం వింతైనది. అసలు హిందీని ఎందుకు అనర్గళంగా మాట్లాడలేకపోతున్నావు? అంటూ సల్మాన్ తీవ్రంగా కోప్పడ్డాడు. అయితే అర్హాన్ చాలా తెలివిగా తనకు మాత్రమే కాదు.. తన స్నేహితులకు కూడా హిందీ సరిగా రాదని చెప్పాడు. అయితే సల్మాన్ ప్రతిస్పందిస్తూ..ఇక నుండి హిందీలో మాట్లాడండి.. నేను తప్పులు ఉంటే సరిదిద్దుతాను! అని అన్నాడు. అయితే హిందీ క్లాసులకు వస్తాము పెదనాన్నా అంటూ అర్హాన్ నవ్వేసాడు.

హిందీ తెలయకపోవడమా? సిగ్గుండాలి. మీరు పూర్తిగా హిందీ మాట్లాడే ప్రేక్షకులకు అనుగుణంగా ఉండాలి. కానీ హిందీ నేర్చుకోవడం కేవలం మీ కోసం చేస్తున్నారు.. ఇది సరైనదేనా? అని ప్రశ్నించాడు సల్మాన్. మీరు దీని (పాడ్‌కాస్ట్) ద్వారా డబ్బు సంపాదిస్తారా? అని కూడా సల్మాన్ ఖాన్ ఈ కార్యక్రమంలో అడిగాడు. అర్హాన్ స్వయంగా పాడ్ కాస్ట్ ని ప్రారంభించడంతో అది ఇన్ స్టంట్ గా హిట్టయింది.

# పిక్‌టాక్ : అందాల ప్రగ్యా క్లోజప్ షో



తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షో తో ప్రగ్యా కన్నుల విందు చేసింది. %దీఎ: ుబజుూఖనెఅ ణవంని ఎ 9 ఖీవఎ 2025 2:29ూవీ% వరుణ్ తేజ్‌తో కలిసి కంచె సినిమాలో ప్రగ్యా జైస్వాల్ నటించి మెప్పించింది. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా అలరించకున్నా కంచె సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్న ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకోలేక పోయినా అప్పటి నుంచి వరుసగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. తాజాగా ఈ అమ్మడు 'డాకు మహారాజ్' సినిమాలో బాలకృష్ణకి జోడీగా నటించి మెప్పించింది. అంతకు ముందు అఖండ సినిమాలోనూ ప్రగ్యా జైస్వాల్ నటించి సక్సెస్‌ను దక్కించుకుంది. యంగ్ హీరోల సినిమాల్లో ఆఫర్లు రాకున్నా కెరీర్‌లో ఈ అమ్మడు ఇన్నాళ్లు కొనసాగడానికి ప్రధాన కారణం అందం అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఆ వార్తల కారణంగా సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. కోలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి అడపా దడపా ఆఫర్లు వస్తున్నాయి. బాలీవుడ్ నుంచి మెల్ల మెల్లగా ఈ అమ్మడు ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. కానీ ఇతర భాషల్లో ప్రగ్యా జైస్వాల్‌కి సాలిడ్ హిట్ దక్కడం లేదు. అయినా అక్కడ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షో తో ప్రగ్యా కన్నుల విందు చేసింది. క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ప్రగ్యా జైస్వాల్ మరోసారి తన అందంతో మెప్పించింది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశాలు వస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు బాలకృష్ణకు జోడీగా అఖండ 2 సినిమాలో నటిస్తోంది. మరో సినిమాలోనూ ఈమె నటించబోతుంది. హిందీలో ఈమె నటించిన సినిమా ఇటీవల విడుదలై నిరాశ పరిచింది. త్వరలో మరో హిందీ సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి. మధ్య ప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో 1991లో జన్మించిన ఈ అమ్మడు పూణేలోని సింబియోసిస్ లా స్కూల్ నుంచి విద్యను పూర్తి చేసింది. సింబియోసిస్ యూనివర్శిటీలో ఉన్న సమయంలోనే అందాల పోటీల్లో పాల్గొంది. చిన్న వయసులోనే మోడలింగ్ చేయడం ద్వారా సినిమాల్లో ఆసక్తిని పెంచుకుంది. 2015లో తెలుగు సినిమా కంచె సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత ప్రగ్యా జైస్వాల్ టాలీవుడ్‌లో ఎన్నో సినిమాలు చేసింది. టాలీవుడ్‌లో ప్రగ్యా జైస్వాల్ పలు పాత్రల్లో నటించినా ఆశించిన స్థాయిలో మాత్రం గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ ఇలాంటి అందమైన ఫోటోల వల్ల పాపులారిటీని సొంతం చేసుకుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiamma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com